ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -230 | పేజీలు - 12 | వెల - 03/- | ఆదివారం 30 నవంబర్ 2025

# ‘ఆపరేషన్ సాగర్ బంధు’..

**శ్రీలంకకు 12 టన్నుల సహాయ సామగ్రిని పంపిన భారత్**

**దిత్వా తుపాన్ బాధితుల కోసం శ్రీలంకకు భారత్ భారీ సాయం**

**వాయుసేన విమానంలో 12 టన్నుల సహాయ సామగ్రి తరలింపు**

**ఇప్పటికే నౌకల ద్వారా రేషన్, నిత్యావసరాల పంపిణీ**




హైదరాబాద్,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
దిత్వా తుపాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన పొరుగు దేశం శ్రీలంకకు భారత్ తన సహాయ సహకారాలను విస్తరించింది. ‘ఆపరేషన్ సాగర్ బంధు’లో భాగంగా భారత వాయుసేనకు చెందిన సీ-130జే విమానం శనివారం సుమారు 12 టన్నుల సహాయ సామగ్రితో కొలంబోలో ల్యాండ్ అయింది. మిగతా 2లో...

# కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

**కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ**

**ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు**

**2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి**



బెంగళూరు,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, మిగతా 2లో...

# ఏపీకి కొత్త సీఎస్.. జి.సాయిప్రసాద్

## 2026 మార్చి నుంచి బాధ్యతలు

**2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ**

**ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు**

**పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు**



అమరావతి,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది.మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

# మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు...!

**రాజధాని రైతుల నుంచి డబ్బులు డిమాండ్**

**సిఆర్‌డిఎ అధికారులతీరుపై మండిపడ్డ సిఎం**

**కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరిక**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు**



అమరావతి**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు. మిగతా 2లో...




# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..**

**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**



# రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ

**ఎంపిక చేసిన ప్లాట్లకు వాస్తు సమస్యలు**

**రైతులు కోరితే మరోచోట కేటాయిస్తామన్న మంత్రి పెమ్మసాని**

అమరావతి,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ మిగతా 2లో...

# ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ



**ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!**

**ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని వెల్లడి**

**సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి**

హైదరాబాద్,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
పైరసీ వెబ్‌సైట్లు ‘ఐబొమ్మ’, ‘బప్పం’ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. మిగతా 2లో...

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**




హైదరాబాద్,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన మిగతా 2లో...

# దూసుకొస్తున్న దిత్వా తుపాన్

**మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విపత్తుల నిర్వహణ సంస్థ**




అమరావతి**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మిగతా 2లో...

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా

# నేవీ డే ‘సర్గమ్ 2025’


**- నేవీ డే సన్నాహక కార్యక్రమాల్లో అలరించిన నేవీ బ్యాండ్**




విశాఖపట్నం**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
డిసెంబర్ 4వ తేదీన జరగబోయే నేవీ డే ఉత్సవాలకు ముందస్తుగా తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సర్గం 2025 - ఇండియన్ నేవల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం సముద్రిక ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. మిగతా 2లో...

# రెండు కార్లు ఢీ 5 మంది మృత్యువాత

- **కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం**
- **ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**
- **మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**
- **మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**



కర్నూలు,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మిగతా 2లో...

# కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

(మొదటి పేజీ తరువాయి)
ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టీ పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..**
**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు,**
**37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**
**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**

హైదరాబాద్,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.
డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.
ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

# మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు...!

(మొదటి పేజీ తరువాయి)
. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఎ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఔట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్స్ కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.
----------------

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా నేవీ డే 'సర్గమ్ 2025'

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ కి విశాఖపట్నం విమానాశ్రయంలో నేవల్ ఆఫీసర్లు రజనీష్ శర్మ, కిషోర్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ లోని శౌర్య అతిథి గృహం చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులతో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశమయ్యారు. అనంతరం పవన్ కళ్యాణ్ సముద్రిక చేరుకున్నారు. చీఫ్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఆయన సతీమణి ప్రియా భల్లా స్వాగతం పలికారు. అలరించిన నేవీ బ్యాండ్‌సర్గం 2025లో భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ సింఫనీక్ బ్యాండ్ లయబద్దంగా చేసిన సంగీత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ కంపోజర్, ఈస్ట్రన్ నావెల్ కమాండ్ బ్యాండ్ డైరెక్టర్ సతీష్



ఛాంపియన్, ఈస్ట్రన్ నావెల్ బ్యాండ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ లు లయబద్ధంగా సంగీతానికి దర్శకత్వం వహించగా, దేశభక్తి గీతాలు, హిందీ పాటలతో పాటు ఎన్విరాన్మెంట్ సంబంధిత అంశాలపై కూడా ఈస్ట్రన్ నేవీ బ్యాండ్ చేసిన సంగీతం అందరిని ఆకట్టుకుంది. సుమారు గంటకు పైగా చేసిన ఈ సంగీత విన్యాసాలు అందరిని సమ్మోహితం చేశాయి. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లయన్ కింగ్ మ్యూజిక్ మెమొంటోను శరత్ కుమార్ సింగ్ బాబుకి అందజేశారు. తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా చేతుల మీదుగా ముఖ్యఅతిథి పవన్ కళ్యాణ్ టోకెన్ ఆఫ్ రెమెంబెన్స్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ పాల్గొన్నారు.

# రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)
అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ఎ÷-లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెర్గి÷ చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూముల విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. 9 గంటలకు అని సమయం ఇచ్చామనని.. అయితే కొందరు రైతుల అలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



# రెండు కార్లు ఢీ

(మొదటి పేజీ తరువాయి)
రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)
అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# దూసుకొస్తున్న దిత్వా తుపాన్

(మొదటి పేజీ తరువాయి)
ప్రస్తుతానికి ఇది కారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతుందని వివరించారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు.

# 'ఆపరేషన్ సాగర్ బంధు'..

(మొదటి పేజీ తరువాయి)
ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. "ఆపరేషన్ సాగర్ బంధు కొనసాగుతోంది. టెంట్లు, టార్పాలిన్లు, దుప్పట్లు, పరిశుభ్రత కిట్లు, తినడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలతో కూడిన 12 టన్నుల సామగ్రి కొలంబో చేరింది" అని ఆయన తెలిపారు.నిన్న కూడా భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకల ద్వారా శ్రీలంకకు అత్యవసర సహాయాన్ని అందించారు. ఈ నౌకల ద్వారా 4.5 టన్నుల పొడి రేషన్, 2 టన్నుల తాజా రేషన్‌తో పాటు ఇతర నిత్యావసరాలను బాధితులకు పంపిణీ చేసినట్లు కొలంబోలోని భారత హైకమిషన్ పేర్కొంది.దిత్వా తుపాన్ వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం ప్రకటించారు. "మా సమీప సముద్ర పొరుగు దేశానికి సంఘీభావంగా అత్యవసర సహాయ సామగ్రిని పంపాము. అవసరమైతే మరింత సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. 'నైబర్‌హుడ్ ఫస్ట్' పాలసీకి కట్టుబడి కష్టకాలంలో శ్రీలంకకు అండగా నిలుస్తాం" అని ఆయన స్పష్టం చేశారు

# ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)
అతడి రెండో విడత కస్టడీముగిసింది.పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు.ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

ప్రజా రిపబ్లిక్

ఆదివారం 30 నవంబర్ 2025

# కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలి

## -నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్

**ఎమ్మిగనూరు, నవంబర్, 29,(రిపబ్లిక్ న్యూస్)**
మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన 13 మంది పారిశుద్ధ కార్మిక కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు, ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన 13వ రోజు నిరాహార దీక్షలకు సంఘీభావంగా మద్దతు తెలపడానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు, మండల కార్యదర్శి ఏసురాజు. అయితే ఈ దీక్షను ఉద్దేశించి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి 2025 నవంబర్ వరకు అనగా నేటి వరకు ఎమ్మిగనూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు ఎవరైతే చనిపోయారో వాళ్ల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు కారుణ్య నియామకాలు



చేపట్టడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గత 12 రోజుల నుండి నిరాహార దీక్షలకు పూనుకున్న పారిశుద్ధ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని తక్షణమే కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టడంలో ఉన్నత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్




చేశారు గత 12 రోజుల నుండి ఎమ్మిగనూరులో మున్సిపాలిటీ ఆఫీస్ ముందు పారిశుద్ధ కార్మిక కుటుంబాలు రిలే నిరాహార దీక్షకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యేసురాజు మరియు ప్రసన్న కుమార్ కలగట్ల గ్రామ నాయకులు ఏసన్న మరియు ఈరన్న, భాస్కర్, చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను జయప్రదం చేద్దాం

## -.దివ్యాంగులకు అండా, దండగా నిలుద్దాం.! -ఎంఎల్ఏ - పిఏసి సభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు, నవంబర్, 29,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని శాసనసభ్యులు డాక్టర్ శ్రీ బి వి జయ నాగేశ్వర రెడ్డి గారి నివాసంలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) గౌరవాధ్యక్షులు శ్రీ మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు %వ% అధ్యక్షులు బి సి నాగరాజు ల అధ్యక్షతన డిఈఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో జరపబోయే "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాలు" లో భాగంగా డిసెంబర్ - 14(ఆదివారం) న తాలుకాలోని దివ్యాంగులందరిని క్రోడీకరించి టౌన్ లోని "కుర్ణి కళ్యాణ మండపం" లో "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం" ను జరపబోతున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు(ఎంఎల్ఏ) %వ% పిఏసి సభ్యులు డాక్టర్ శ్రీ బి వి జయ నాగేశ్వర రెడ్డి గారిని ఆయన స్వగ్రుహంలో కలిసి ఆహ్వానించడం తో పాటు ఆయన చేతుల మీదుగా "కరపత్రాలు"," గోడపత్రికలు" లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు అవుతానని



జయప్రదం చేసుకుందామని అలాగే దివ్యాంగులకు ఎప్పుడు వెన్నంటి ఉండడమే గాక వారికి అండగా, దండగా నిలుస్తానని తెలియజేడం జరిగిందని తెలిపారు తప్పకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల్లోని దివ్యాంగులందరూ తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా



మహిళా విభాగం సభ్యురాలు తాలుకా డిఈఎఫ్ అధ్యక్షులు శాకం వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్, మండల అధ్యక్షులు ఎం రామకృష్ణ, కో-కన్వీనర్స్ ఉసేని, మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ ముస్తాక్, రాజశేఖర్ గౌడ్, ఆఫీసు బాయ్ నర్సింహులు, మీడియా విభాగం సభ్యులు సోమప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ ను సస్పెండ్ చేయాలి

## -రియల్ వ్యాపారులపై కేసులు నమోదు చేయండి -నా భూమి నాకు కనపరచండి - ముల్లా రెహామాన్

**ఎమ్మిగనూరు, నవంబర్, 29,(రిపబ్లిక్ న్యూస్):**
సబ్ రిజిస్టర్ను సస్పెండ్ చేసి రియల్ వ్యాపారులపై కేసులు నమోదు చేసే నా భూమి నాకు కనపరచండి అంటూ ముల్లా రెహమాన్ పేర్కొన్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గం కేంద్రం లోని ముల్లా అబ్దుల్ రహీమాన్,ఎమ్మిగనూరు నివాసిని. నాకు మండలం, కలుగోట్ల గ్రామంలో సర్వే నంబర్ 199A2Aలో 4.7 ఎకరాల భూమి ఉంది.ఈ 4.7 ఎకరాలలో, 2.00 ఎకరాలను నేను కె. మల్లికార్జున రెడ్డికి జీపీఏ (జిపిఏ) రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయించాను.తరువాత, కె. మల్లికార్జున రెడ్డి ఆ 2.00 ఎకరాలను 1. దాముగట్ల వెంకట రామి రెడ్డి, 2. మండ చిన్న హుస్సేన్ రెడ్డి, 3. దుప్పటి కృపారాజులకు విక్రయించారు.
నా వద్ద మిగిలిన 2.7 ఎకరాల భూమిలో నేను ప్లాట్లు వేసి, కొన్ని ప్లాట్లను విక్రయించాను. అయితే, విక్రయించని ప్లాట్లలో కొన్నింటిని మూడవ వ్యక్తులైన 1. బోయ వెంకటేష్, 2. బోయ రాముడు అనేవారు నా అనుమతి, సంతకం మరియు నా ప్రమేయం లేకుండా చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయంలో యెమ్మిగనూరు సబ్-రిజిస్ట్రార్ కూడా దోషి అని మాకు తెలిసింది.ఉప-విభాగం మరియు జాప్యం (సబ్ -డివిజన్ అండ్ డిలే)ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో, నేను విక్రయించిన 2.00 ఎకరాలకు వేరే ఎల్పి నంబర్ను (ఎల్ పి నెంబర్) కేటాయించి, మిగిలిన నా భూమికి ఉప-విభాగం (సబ్ - డివిజన్) చేయవలసిందిగా కోరుతూ ఎం.ఆర్.ఓ.( తహసీల్దార్) కార్యాలయానికి అభ్యర్థన లేఖ మరియు గ్రీవెన్స్ ఫిర్యాదు (గ్రీవన్స్ కంప్లైంట్) ఇచ్చాను.



గత మూడు నెలలుగా వారు ఈ పని చేయడం లేదు. ఈ చట్టవిరుద్ధ కార్యకలాపంలో వారు కూడా భాగస్వాములయ్యారని నేను భావిస్తున్నాను.న్యాయం కోసం విన్నపం (ప్లేయ ఫర్ జస్టిస్)నేను ఈసీ (ఎంకంబ్రాన్స్ సర్టిఫికెట్) ద్వారా తనిఖీ చేయకపోతే, ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల గురించి నాకు ఏ మాత్రం తెలిసి ఉండేది కాదు.మేము దీని గురించి యెమ్మిగనూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఎం.ఆర్.ఓ. కార్యాలయం, మరియు రూరల్ పోలీస్ ఎస్.హెచ్.ఓ. (ఎస్ హెచ్ ఓ) లకు ఫిర్యాదు చేశాము. నాకు న్యాయం కావాలి, మరియు ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి (వాయిడ్) అని కోరుకుంటున్నాను కలు గొట్ల గ్రామ సర్వేయర్, సబ్ రిజిస్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

# నగరాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

## - మంత్రి టీజీ భరత్రూ.1.61 కోట్ల పనులకు శంకుస్థాపన

### - ఏ-బి-సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో అభివృద్ధికి నాంది






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)**
కర్నూలు నగరాభివృద్ధి కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పేర్కొన్నారు. తమపై జరుగుతున్న దుష్ప్రచారం తగదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
శనివారం నగరంలోని 18, 8, 45వ వార్డుల్లో మొత్తం రూ.1.61 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి భరత్, కార్పొరేషన్ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి భూమిపూజలు నిర్వహించారు.

**వివిధ వార్డుల్లో అభివృద్ధి పనుల వివరాలు**

18వ వార్డు %-% జొహరపురం క్రైస్తవ స్మశాన వాటిక:
రూ.18 లక్షలతో మౌలిక వసతుల పనుల ప్రారంభం
8వ వార్డు %-% పెద్ద పడఖాన వెనుక దండేగేరి ప్రాంతాలు:
రూ.62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణం
45వ వార్డు - వెంకటరమణ కాలనీ, ప్రీమ్‌నగర్:
రూ.49 లక్షలతో సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణం

"పండ్లు కాసే చెట్టుపైనే రాళ్లు పడతాయి" - మంత్రి
ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తుంటే కొన్ని వర్గాలు అవాస్తవ ప్రచారం చేస్తున్నాయని మంత్రి భరత్ తీవ్రంగా స్పందించారు.హైకోర్టు బెంచ్ ఏ-బి-సి క్యాంపుల్లో ఏర్పడటం కర్నూలు అభివృద్ధికి కీలకమని, దీనికి ప్రజలు సహకరించాలని సూచించారు.
కర్నూలు అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండే ప్రభుత్వమే ఇది అని, గతంలో నగర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రులను కలిసిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

అవాస్తవాలపై న్యాయపోరాటం
కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న అవాస్తవ కథనాలను కోర్టుల్లో ఎదుర్కొంటామని మంత్రి స్పష్టం చేశారు.
ఓర్వకల్లులో జరుగుతున్న భారీ పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలు కూడా కొందరికి అసహనంగా మారాయని వ్యాఖ్యానించారు.గత పాలకులు నగరానికి మౌలిక వసతులను నిర్లక్ష్యం చేయగా, తాము ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి కూడా తమ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పరమేశ్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

## - 200 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

## ఆర్కే కంటి వైద్యులు హేమంత్ కుమార్



**ఎమ్మిగనూరు, నవంబర్, 29,(రిపబ్లిక్ న్యూస్ )**మండలం మాధవరం లో ఎమ్మిగనూరు ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి క్యాంపు విజయవంతం ..మాధవరం మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటి చూపు సరిగా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో కంటి వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా శిబిరంలో ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది, 20సంవత్సరాలుగా మంచి అనుభవం కలిగిన డాక్టర్ ఎమ్మిగనూరులో ఆర్కే హాస్పిటల్ నందు దాదాపు వెయ్యికి పైగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా చేయడం జరిగింది, ఆరోగ్యశ్రీ రాకముందు అనేకమంది నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించి ప్రశంసలు పొందినటువంటి గొప్ప వ్యక్తి ,ఈ ఉచిత కంటి క్యాంపుకు మాధవరం గ్రామం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూఇలాంటి క్యాంపులు పెట్టడం వల్ల ప్రజల నిరుపేదలు కంటి చూపు ద్వారా తమ జీవితాలు మెరుగు పడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ ఆనందరావు హాస్పటల్ సిబ్బంది రాఘవేంద్ర, కుమార్, ఇక్బాల్, ఇస్మాయిల్, శాంతి ,కవిత, నటరాజ్ స్వామి, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఘన సన్మానం



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)**
సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలందించి పదవీవీరమణ పొందడం అభినందనీయమని సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ శ్రీయం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ అన్నారు.కర్నూలు పిసిఆర్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం. నరసింహులు శనివారం పదవీవీరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఆయన్ని శాలువా, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.పదవీవీరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా జీవించాలని, ఎలాంటి సమస్యలు వచ్చినా నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవీవీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ నరసింహులు కుటుంబ సభ్యులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# కర్నూలు జిజిహెచ్ లో ట్రాన్స్‌జెండర్ గుర్తింపు సర్టిఫికెట్ల పంపిణీ

## 16మందికి అర్హత - అదే రోజు సర్టిఫికెట్లు అందజేత



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో శుక్రవారం ట్రాన్స్‌జెండర్ గుర్తింపు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 17 మంది దరఖాస్తుదారుల్లో 16 మంది అర్హులుగా తేలగా, వారందరికీ అదే రోజు సర్టిఫికెట్లు అందజేశారు.ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ -సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. గుర్తింపు సర్టిఫికెట్ పొందడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల లబ్ధి మరింత సులభం అవుతుందని తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆసుపత్రి సిబ్బందిని అధికారులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఎం డా. సునీల్ ప్రశాంత్, విజయ మహిళ మండలి ప్రోగ్రామ్ మేనేజర్ విజయ, ఏఎన్ఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలలుగా ఉన్న ఉపాధి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించి పనులు ప్రారంభించాలని ఐదు నెలలుగా ఉన్న ఉపాధి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని పిడి వెంకటరమణయ్య గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది



## శ్రీ మఠం పీఠాధిపతికి డాక్టరేట్ అవార్డు



**ఎమ్మిగనూరు, నవంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన దేశంలో రెండో తిరుపతిగా పేరుగాం చిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులకి ఆఫ్రికా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. మైల్స్ నాయకత్వం అనే అంశం మీద ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు యోగింద్ర కళ మండపం లో శ్రీ మఠం పిఠాధిపతికి డాక్టరేట్ విశ్వ విద్యాలయం వారు డాక్టర్ ప్రధానం చేశారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధికారులు సిబ్బంది పీఠాధిపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరిరాజు, మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు వెంకటేష్ జ్యోషి, ఎస్ కే శ్రీనివాస్ రావు, వ్యాస్రాజ్ ఆచార్, శ్రీ పతి స్వామి,ఐపి నరసింహ మూర్తి,పురానిక్ స్వామి, కొనాపూర్ సురేష్ తదితర మఠం సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ జన్మదిన వేడుకలు.



**గుత్తి నవంబర్ 29 : (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్ లో గల వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం కన్వీనర్లు గంగరాజు, మధుసూదన్ రెడ్డి, చైర్మన్ వన్నూర్ బీ, మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వై వెంకట్రాంరెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని, జై వైవిఆర్ అంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఎప్పుడు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగిందని ఆయన గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఎంతో కష్టపడ్డారని , ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం గుత్తి కోట పైన గల హజరత్ సయ్యద్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సీవీ రంగా రెడ్డి,కన్వీనర్లు గంగరాజు, మధుసూదన్ రెడ్డి, చైర్మన్ వన్నూర్ బీ, మహిళా నాయకురాలు డాక్టర్ శాంతి ప్రియ,మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా,సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్,సుభాష్ రెడ్డి,బేడల వెంకట్రాముడు,జీపు రమణ,రమేష్ రెడ్డి, విశ్వనాథరెడ్డి,ఊటకల్లు సూర్యనారాయణ రెడ్డి,దస్తగిరి,మండల ఉపాధ్యక్షుడు నేమతాబాద్ రఘు నాథ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు కటిక మున్వర్,రంగస్వామి,కో ఆప్షన్ మెంబర్ మెయినుద్దీన్,కౌన్సిలర్లు నజీర్ అహమ్మద్, వరదరాజులు,శివ,రమణ, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు యువ నాయకుడు షఫీ,ఉపాధ్యక్షులు అరుణ్,సునీల్, వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతేపల్లి ఆంజనేయులు, హరి,వైసిపి మైనారిటీ నాయకులు డిష్ అన్వర్, వైఎండి ఫయాజ్, వెల్డింగ్ రవూఫ్, అబ్దుల్, బ్రహ్మకుమార్, రాజు,వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

**పార్టీలకు అతీతంగా ప్రజలకు అండగా సీఎం సహాయనిధి మొత్తం ?15.74 లక్షల చెక్కుల పంపిణీ**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)**
పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు అండగా నిలుస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని తన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 25 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, ఎలాంటి ఆపద వచ్చినా ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల పక్కనే ఉంటుందని అన్నారు. మొత్తం రూ. 15,74,999 విలువైన చెక్కులను బాధితుల కుటుంబాలకు అందించారు. నాగమణి రూ. 56,512, నూర్ ఖాతూన్ రూ. 1,42,625, గుర్రెడ్డి గిరిధర్ రెడ్డి రూ. 35,000, ఉమా మహేశ్వరి రూ. 60,000, అబ్దుల్ అజీమ్ రూ. 32,100, నాసిమున్నీసా రూ. 40,786, ఇక్బాల్ అహమ్మద్ రూ. 1,06,524, సౌజన్య రూ. 53,905, లక్ష్మీదేవి రూ. 75,000, మొల్ల ఫాసియా రూ. 30,786, అమీనా బీబీ రూ. 32,324, జయమ్మ రూ. 20,000, అహ్మద్ ఖాన్ రూ. 1,53,327, నఫీజ్ అంజుమ్ రూ. 1,24,076, ఉమ్మి ఐమాము రూ. 35,227, సుచరిత రూ. 50,000, అహ్మద్ అలీ బాషా రూ. 99,810, యోగానంద రూ. 35,000, స్నేహ రూ. 42,641, శంషాద్ రూ. 1,44,658, తస్లీమా బేగం రూ. 32,100, మహ్మద్ ఇమాముద్దీన్ రూ. 47,619, మైమున్న బేగం రూ. 47,919, శ్రీవాణి రూ. 27,060, ఇబ్రాయిల్ రూ. 50,000 చెక్కులు అందుకున్నారు. మంత్రి భరత్ ప్రజలకు ఎప్పుడు అవసరం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు.

## అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపు

**చంద్రబాబుతోనే రైతు సంక్షేమం సాధ్యం -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**శ్రీ సత్యసాయి (పుట్టపర్తి),నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్),**
అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలో డబ్బులు జమచేస్తామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలం వెంగళమ్మ చెరువులో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు. గత వైసిపి పాలనలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలను మంజూరు చేయలేదని గుర్తు చేశారు. రైతాంగాన్ని కూడా గాలికి వదిలేసారని విమర్శించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎం కిసాన్ పథకం కింద ప్రతి ఏటా రూ. 20 వేలు అన్నదాత సుఖీభవ పథకం మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రూ. 14వేలు రైతు ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతే రాజు చేయాలని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టుకోవాలని కోరారు. కాలానికి తగ్గట్టుగా సీజన్ పంటలు సాగుచేసుకోవాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు: మంత్రి టీజీ భరత్

**టెండర్లు తీసుకున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోండి**

**-రహదారి విస్తరణకు వేగం -పిపిపి మోడల్‌లో ఎగ్జిబిషన్ గ్రౌండ్ అభివృద్ధి ప్రతిపాదనలు**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)**
నగర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రత్యేకంగా టెండర్లు పొందినప్పటికీ పనులు ప్రారంభించని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎస్పీడబ్ల్యు ఎంప్లాయిస్ కాలనీ నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి భరత్ ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సంజర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను పరిశీలించారు. పిపిపి పద్ధతిలో ఆధునాతన సౌకర్యాలతో ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తే నగరానికి ఆర్థిక %—% పౌర ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పద్ధతులను పరిశీలించాలని మంత్రి సూచించారు. గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తున్నప్పటికీ పనుల్లో జాప్యం కొనసాగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. "అలసత్వం వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత అనర్హం" అని హెచ్చరించారు. కిడ్స్ వరల్డ్%—%బుధవారపేట బ్రిడ్జ్ రహదారి విస్తరణ పనులకు వేగం చేర్చాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జ్ పునర్నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు ఎల్‌ఆర్ఎస్, బిపిఎస్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. తరువాత మంత్రి మాట్లాడుతూ %"కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు. 129 ఎకరాల్లో ఐకానిక్ టవర్, భవన సముదాయాలతో కూడిన మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్. చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ సీఈ బి. వెంకటరమణ, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపీయుఐఏఎంఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి నవంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో పంచాయతీకార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంతకల్లు నియోజకవర్గంశాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిన, చెప్పుకునేది తక్కువగా ఉంటుందనిఅభివృద్ధి ప్రతి శుక్రవారం ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ప్రజా ప్రతినిధులు ప్రజల్లోమమేకం కావడం హర్షనీయం అన్నారు. అనంతరంఎమ్మెల్యే దృష్టికి వచ్చిన గ్రీవెన్స్ మరియు ప్రజాదర్బార్ లోవచ్చినటువంటిపరిష్కరించుటకైప్రజల ఫిర్యాదులనుసంబంధిత అధికారులనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పామిడి పట్టణబాధ్యులు గుమ్మనూరు ఈశ్వర తో పాటు మండలవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జే.ఎల్. మురళీధర్ జన్మదిన వేడుకలు

**నగరంలో పలు సేవా కార్యక్రమాలు -భారీ సంఖ్యలో నాయకులు శుభాకాంక్షలు వెల్లువ**

**శ్రేయోభిలాషులు, బంధుమిత్రులతో కిక్కిరిసిన జే ఎల్ మురళీధర్ స్వగృహం**



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** అర్బన్ బ్యాంక్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళీధర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ నందు పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ మాగిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామి దయానంద గురుకులంలో విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు పలు వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల నందు అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. జె ఎల్ మురళీధర్ మిత్రులు, అభిమానులు కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీలకు అతీతంగా మురళీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బంధుమిత్ర, శ్రేయోభిలాషి, అభిమానులతో ఆయన స్వగృహం కిక్కిరిసిపోయింది. పలు నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ప్రముఖులు, పార్టీ నేతలు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలకు అధిక సంఖ్యలో హాజరైన వారికి ప్రత్యేకమైన భోజన వసతి కల్పించారు. జే.ఎల్. మురళి నివాసం వద్ద సాయంకాలం భారీగా ఏర్పాటు చేసిన డీజే లైటింగ్స్ మధ్య చిన్నారుల నృత్యాలు అలరించాయి. మిత్రులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో సంబరాల్లో పాల్గొని అభిమానాన్ని చాటుకున్నారు.

## ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు

**పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ఆదోని ని జిల్లా చేయాలి**

**రాయలసీమ విద్యార్థి సంఘాలు డిమాండ్**



**ఎమ్మిగనూరు, నవంబర్, 29,(రిపబ్లిక్ న్యూస్)**
కరువు వలసలకు నిలయం అయినా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ఆదోని ని జిల్లా చేయాలి అని రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు కృష్ణ, ఖాజా, ఆఫ్రిది, రఘు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు లో స్థానిక కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అన్న , విద్య వైద్యం అందాలన్నా పరిశ్రమలు రావాలన్న ఆదోని ని జిల్లా గా ప్రకటించాలి వారు డిమాండ్ చేశారు ముఖ్యంగా ఆదోని డివిజన్లో వలసలు కరువు తగ్గి పేద బడుగు బలహీన వర్గాల బ్రతుకులో మారాలంటే ఆదోని జిల్లా చేయాల్సిందే అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సొంత ప్రాంతమని చెప్పుకునే ఆదోనిని కొత్త జిల్లా చేయాలని స్పందించకపోవడం ఆశాస్పదమని వారు అన్నారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆదోనిని కొత్త జిల్లాగా చేసేంతవరకు పోరాటం ఆగదని ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు సోమన్న ఇర్ఫాన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# పేదల పాలిట ఆపద్బాంధవం సీఎం సహాయ నిధి

### నందిగామలో 67 మందికి రూ.34.34 లక్షల చెక్కుల పంపిణీ




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ ఆర్థిక సంక్షోభం నడుమ కూడా పేదల కోసం అనుక్షణం స్పందిస్తున్న కూటమి ప్రభుత్వంసీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు అండగా నిలుస్తోంది. గత ఏడాదిన్నర కాలంలోనే రూ.3.5 కోట్ల సహాయాన్ని లబ్ధిదారులకు అందజేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో శనివారం నందిగామ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొత్తం 67 మందిలబ్ధిదారులకు రూ.34,34,792 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ "ప్రభుత్వం పేదల పక్షాన కట్టుబడి ఉంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అవసరమైన ప్రతి చోట సీఎం సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తాం" అని పేర్కొన్నారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఈ సహాయంతో ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే సౌమ్యకు కృతజ్ఞతలుతెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానికప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పేదల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# ప్రజల వద్దకే పాలన కోనయపాలెంలో ప్రజా దర్బార్

### సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం కోనయపాలెంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని పరిష్కార దిశగా వెంటనే చర్యలు తీసుకునేందుకు ఈ దర్బార్‌లను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి%–%సంక్షేమాలను సమానంగా కొనసాగించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజా దర్బార్‌లు ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత దగ్గర చేస్తాయని సౌమ్య పేర్కొన్నారు.
ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను తన దృష్టికి తీసుకెళ్లినట్లు



వెల్లడించారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం, అడవి ఆవుల సమస్య, వివిధ ఎత్తిపోతల పథకాల పురోగతి, రైతుల పంట కొనుగోలు వంటి విషయాలపై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. వీటిపై త్వరలోనే పురోగతి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు తమ సమస్యలను అధికారులు వద్ద



ఉంచగా, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖల అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, పేస్కో చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వత్సవాయి-జగ్గయ్యపేటలో పరామర్శలు చేసిన జనసేన యువనేత సమినేని వెంకటకృష్ణ ప్రసాద్




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన నాయకుడు గుండం రంగారెడ్డి తండ్రి ఇటీవల కన్నుమూసిన విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి సంతాపం తెలియజేశారు.అలాగే జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నేత, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు చిన్ని దుర్గారావు ఇటీవల అనారోగ్యంతో చికిత్స అనంతరం ఇంటికి చేరిన విషయం తెలిసిన ప్రసాద్ బాబు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# అనారోగ్యంతో కర్నూల్ ఎంపీ అనుచరుడు మృతి

### అనుచరుడి మృతదేహానికి నివాళి




**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడు,అనారోగ్యంతో మృతి చెందిన తన అనుచరుడి మృతదేహానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నివాళి అర్పించారు... కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామానికి చెందిన నందీశ్వర్ రెడ్డి (చంటి) ఎంపీ బస్తిపాటి నాగరాజుకి అనుచరుడిగా ఉన్నాడు...చంటి గత కొద్ది రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ శనివారం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు.. అనుచరుడి మరణ వార్త తెలుసుకొని ఎంపీ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చంటి మృతదేహనికి తన సతీమణి జయసుధతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. నిత్యం తన వెంట ఉండే వ్యక్తి మృతి చెందడం బాధాకరమన్న ఆయన, చంటి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు

# అక్రమ కేసులకు అదరం..బెదరం

### పోలీసులు అధికార పార్టీ ఏజెంట్లుగా మారొద్దు - వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి

**అనంతపురం క్లాక్ టవర్, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపితే భయపడతారని అనుకుంటే అది మీ మూర?త్వమే. వైసీపీని ఎదుర్కొనే ధ్కైర్యం లేక, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. మీ అక్రమ కేసులకు 'అదరం..బెదరం' అని వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి అన్నారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని ఎదుర్కొనే ధ్కైర్యం లేక కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అక్రమ కేసుల పరంపర కొనసాగుతోందని చెప్పారు. సోషల్ మీడియా యాక్టివిస్టుల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తల వరకు అందరిపై అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. ఇటీవల కాలంలో నగరంలో పోలీసులను అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో చేసిన అభివృద్ధి ఏమీ లేక వైసీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని ఎదుర్కొనే ధ్కైర్యం లేకనే ఇదంతా చేస్తున్నారన్నారు. పోలీసులు కూడా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని.. చట్టం చెప్పినట్లు కాకుండా ఎమ్మెల్యే, అధికార పార్టీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే శనివారం వైసీపీ నాయకుడు కృష్ణమూర్తిని నోటీసులు ఇస్తామని పోలీస్‌స్టేషన్‌కు పిలిచి అరెస్ట్ చేశారన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేస్తుంటే టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడి వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారన్నారు.

**కుటుంబ గొడవలకు వైసిపి నాయకులపై కేసులు**

పాతూరులో కూడా కుటుంబ సభ్యులు గొడవ చేసుకుంటే దాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆపాదిస్తూ కేసులు పెట్టారని తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఐదేళ్లు మాత్రమేననే విషయాన్ని పోలీసులు గుర్తుంచు



కోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందని ప్రజలు అనుకుంటారని, కానీ కంచే చేను మేసినట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఖాకీ చొక్కాలు వేసుకుని అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే తాను ఎలా ఉన్నాడో అన్ని పార్టీల వాళ్లు అలానే ఉండాలని అనుకుంటున్నాడని అన్నారు. కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రెస్‌మీట్లు పెట్టి మాపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఆరోపణలు చేయడం కాదని, ధ్కైర్యముంటే నిరూపించాలని గతంలోనే చెప్పామన్నారు. ఎమ్మెల్యే మెప్పు పొందడం కోసం కొందరు టీడీపీ నాయకులు ఏడాదిన్నరగా జగన్, అనంత వెంకటరామిరెడ్డి స్మరణ చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు మిమ్మల్ని రెచ్చగొట్టేవాళ్లు.. మీ భుజంపై నుంచి కాల్చాలని చూస్తున్న వాళ్లు రేపు అధికారం మారితే ఎక్కడికి వెళ్తారో చూసుకోండి. రేపు జగన్ వస్తే ఏంటి? అనే క్వశ్చన్ మార్క్ వద్దు.. వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీపై అభిమానం ఉండాలే గానీ అవతలి పార్టీపై ద్వేషం పెంచుకుని అక్రమ కేసులు పెడతామంటే చూస్తూ ఊరుకోమని తెలిపారు. అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని, అదే స్థాయిలో అభివృద్ధి జరిగిందని చెప్పారు. అనంతపురంలో రోడ్డు వంకర టింకరగా ఉందని కొందరు టీడీపీ నాయకులు విమర్శిస్తున్నారని, ఏడాదిన్నర కాలంలో ఆ వంకరను సరిచేయలేకపోయారా? అని చురకలంటించారు. మీకు చేతన్కైనే అనంతపురం అభివృద్ధిపై పోటీ పడాలని టీడీపీ నేతలకు హితవు పలికారు. గతంలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకునే పరిస్థితి ఉంటే నేడు ఎమ్మెల్యే కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన దుస్థితి తెచ్చారన్నారు.

**పోలీసులపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు అధికం**

వైసీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసలూరి ఓబుళేసు మాట్లాడుతూ అక్రమ కేసులు పెడితే వైసీపీ కార్యకర్తలు భయపడతారనే భ్రమల్లో టీడీపీ నేతలు ఉన్నారన్నారు. మీ ఉడత ఊపులకు భయపడేది లేదని, ఇక్కడున్నది జగన్ సైన్యమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు అధికం అయ్యాయన్నారు. ప్రజాసేవ కోసం వచ్చిన పోలీసులు అధికార పార్టీ నేతలకు సేవ చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ఒత్తిళ్లతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీకి ఏజెంట్లుగా ఉంటామంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. అధికార పార్టీ నేతలకు తలూపే పోలీసులను చట్టం ముందు నిలబెడతామని తెలిపారు. సమావేశంలో వైసీపీ బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, కార్పొరేటర్ శ్రీనివాసులు, వైసీపీ నేతలు సాకే కుళ్లాయిస్వామి, సాకే అశోక్ పాల్గొన్నారు.

# ఓర్వకల్లు మండలం : బ్రాహ్మణ పల్లె గ్రామంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులను పరామర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే




**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడు,నష్టపోయిన మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,తెలుగుదేశం నాయకులు మాది రైతుల ప్రభుత్వం అని రైతులకు అన్ని బాగా చేస్తున్నామని. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే రైతులకు ఆన్యాయం జరిగిందని తెలుగుదేశం నాయకులు ఒక్కసారి బ్రాహ్మణ పల్లె గ్రామంలో రైతుల పరిస్థితిని చూడండి.
ఆనాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ విధంగా రైతులు ఉన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులే విధంగా ఉన్నారో తెలుగుదేశం నాయకులు కల్లారా చూడండి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ధర లేకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది.జొన్నలు అమ్ముడు పోకపోతే, నేను ప్రభుత్వంతో మాట్లాడి, జొన్నలన్నీ కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది.ఆర్ బి కే ల వద్ద ధర్నాలు చేసిన తెలుగుదేశం రైతుల, వైయస్సార్సీపి రైతుల, అనే భేదం లేకుండా మొత్తం ఆ గ్రామంలో ఉండే ప్రతి రైతు దగ్గర కొనమని చెప్పడం జరిగింది. ఓ నాయకుడు చెప్పినట్టుగా రైతులతో ముఖాముఖి అయ్యి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు ఏవిధంగా ఉన్నారో, తెలుగుదేశం ప్రభుత్వంలో రైతుల విధంగా ఉన్నారో రైతులనే అడుగుదాం.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా మాకు మందులు దొరకలేదని, యూరియా దొరకలేదని రోడ్లు ఎక్కలేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు యూరియా దొరకక రోడ్లెక్కి, ధర్నాలు చేస్తున్న పరిస్థితి తెలుగుదేశం ప్రభుత్వంలో చూస్తున్నాం.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్.బి.కెలు పెట్టి రైతులకు మందులు కావాలంటే, ద్వారా సప్లై చేసిన ఘనత మాది.
జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా ఒక రూపాయి కడితే ఇన్సూరెన్స్ ఇచ్చిన పరిస్థితి, పంటలకు కూడా ఇన్పుట్ సబ్సిడీ అందించడం జరిగింది.తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చి దగ్గర దగ్గర రెండు సంవత్సరాలు కావొస్తుంది మీరు రైతులకు ఏం చేశారు.రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు తర్వాత సీజన్ పంటకు డబ్బులు చెల్లించిన ఘనత మాది.
తెలుగుదేశం నాయకులు రైతులకు, గిట్టుబాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ పాలసీలు ఇవ్వండి చాలు.సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ప్రభుత్వం, ఈ 18 నెలల ప్రభుత్వ కాలంలో ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా.రైతులు వేల రూపాయల నుండి లక్షల్లో నష్టపోతున్నారని తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుతం ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి దారుణమైన పరిస్థితులు లేవని ఆయన అన్నారు. ఇన్ని కష్టాలు పడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కూడా దొరకడం లేదని, ప్రతి అడుగులోనూ రైతు నష్టపోతున్నాడని ఆయన ఆవేదన చెందారు.నష్టపోయిన మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేసిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీని విజయవంతం చేయండి

### డియంహెచ్ఓ డా.ఈబి.దేవి

**అనంతపురం వైద్యం, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డియంహెచ్ఓ డా.ఈబి.దేవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధి తగ్గుముఖం పడుతోందని, భవిష్యత్తులో హెచ్ఐవి రహిత జిల్లాగా అనంతపురం జిల్లాను



నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకొరకు జిల్లాలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అనేక రకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసీటీసీ కేంద్రాలలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడంతోపాటు, హెచ్ఐవి ఉందని నిర్ధారణమైన వారికి ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 న నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ క్లాక్ టవర్ సుభాష్ రోడ్ మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయటంతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఉద్యోగులకు, సహకరించిన ఇతర అధికారులు, వ్యక్తులకు ప్రశంసా పత్రాలు ప్రధానం అందజేస్తామని తెలిపారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం హెచ్ఐవితో జీవిస్తున్న వారితో జిల్లా అధికారులు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విభాగంగా ఎంపికయిందని, వైరల్ లోడ్ లాబొరేటరీ, స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ లింక్ వర్కర్ స్కీం కూడా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. వీరికి డిసెంబరు 1వ తారీఖున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ వెంకటరతనం, రమణ, డెమో నాగరాజు, ఎచ్ఈఈఓ త్యగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అసౌకర్యంగా మారిన బెల్ట్ షాపులు తొలగించండి

## డిఆర్సి సభ్యుడు భరత్ కుమార్ రెడ్డి.

**ఓబులవారిపల్లి నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం రైల్వే కోడూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న బెల్టు షాపులను తొలగించాలని డిఆర్సి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి శనివారం ఎక్సైజ్ అధికారులను కోరారు కోడూరులోని రైల్వే స్టేషన్ సమీపంలోఉన్న బెల్ట్ షాపు వల్ల ఆ దారిన అనుదినము ప్రభుత్వ కళాశాల డిగ్రీ ఇంటర్మీడియట్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు వస్తుంటారు అలాగే పాదాచార్యులు స్త్రీలు ద్విచక్ర వాహనదారులు వస్తూ నిత్యం వెళుతుంటారు ఈ బెల్ట్ షాపు వలన విద్యార్థులు తీవ్ర అసౌకర్యమునకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,

రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద బెల్ట్ షాపులను తొలగించి ప్రజల విద్యార్థుల సౌకర్యం కోసం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆయన కోరారు,

ఈరోజు ఉదయం రైల్వే కోడూరు రైల్వే స్టేషన్ నందు రేణిగుంట సబ్ డివిజన్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ రాజగోపాల్ రెడ్డి తో కలిసి రైల్వే స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న బెల్టు షాపు వలన విద్యార్థులు, మహిళలు సామాన్య ప్రజానీకం అసౌకర్యానికి మరియు భయభ్రాంతులవుతున్నందువలన వెంటనే తొలగించాలని సంబంధిత ఎక్సైజ్ మరియు రెవెన్యూ అధికారులకు వాటిని రద్దు చేయాలని



సూచించారు.మరియు రైల్వే స్టేషన్ పరిధిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులకు తల్లెం వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రేణిగుంట ఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనిస్, నందలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్పి త్రివేణి, నందలూరు ఏఎస్ఐ రాధాకృష్ణయ్య, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు రమేష్, గునిశెట్టి రమేష్, వైఎస్ఆర్సీపీ మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు నారాయణమ్మ,తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ రామచంద్ర మిషన్ లో భగవద్గీత పై విద్యార్థులకు పోటీలు.




**నంద్యాల బ్యూరో, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల పట్టణంలోని శ్రీ రామచంద్ర మిషన్ ఆశ్రమం లో శనివారం శ్రీమద్ భగవద్గీత కంటస్థ తాత్పర్య సహిత పోటీలు నిర్వహింవారు.నంద్యాల జిల్లాలోని పలు పాఠశాలలకు సంబంధించిన సుమారు 320 మంది పిల్లలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి



న్యాయ నిర్ణీతలుగా దివి హైగ్రీవాచార్యులు,రిటైర్డ్ జడ్జి శివప్రసాద్,గీతా లక్ష్మీ,డాక్టర్ రమణ మూర్తి, దత్తన్న మరియు వి.రమేష్ వ్యవహరించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.నంద్యాల జిల్లా శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుజల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు జూనియర్ విభాగంగా, 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు సీనియర్ విభాగంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన 20 మంది విద్యార్థులకు శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వారి గీతోపదేశం వర్క్ బుక్ ను బహుమతిగా అందించారు.అందరి పిల్లలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ మరియు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీమతి రాణి మరియుఫైనాన్స్ కమిటీ మరియు వాలంటీర్ల సహకారంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం రాష్ట్ర ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.







**ఓబులవారిపల్లి నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్.**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ కూటమి లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే పర్వ శ్రీధర్ శనివారం అన్నారుపుల్లంపేట మండలం బావి కాడపల్లి పంచాయతీ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన రైతున్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని,ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి ఆయన వివరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తో పాటు కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అమలు చేస్తున్న పథకాల గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేసి రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మా ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఆమె అన్నారు ఈ నేపథ్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా ఏటా 20వేల రూపాయలు మంజూరు చేస్తున్నారని అందులో భాగంగా ఇప్పటికే ఈ సంవత్సరం రెండు విడతలుగా ఒక్కొక్క రైతుకు 14వేల రూపాయలు చొప్పున రైతుల ఖాతాలో జమ చేశారని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అభివృద్ధి ఫలాలు దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు రైతుల కృషి చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి సర్పంచులు ఎంపిటీసీలు ప్రభుత్వ అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో మహానందీశ్వర స్వామి సేవలు

**మహానంది, నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**

మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆన్లైన్ ద్వారా సేవలు, వసతి గృహాలు, దర్శనం టికెట్లు బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు ఆలయ ఈఓ నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ భక్తులు https://www.aptemples.org ఈ వెబ్సైట్ ద్వారా టికెట్ నమోదు చేసుకోవచ్చున్నారు. నమోదు చేసుకున్న భక్తుల ఆధార్ కార్డు, ఇతర వివరములు స్థానిక కౌంటర్ నందు పరిశీలించి భక్తులను దర్శనానికి అనుమతి ఇస్తారన్నారు.


# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**మహానంది, నవంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్):-** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. శనివారం మహానంది మండలంలోని శ్రీనగరం గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివ శంకర్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా బన్నూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రైతుల కోసం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు సకాలంలో వారి ఖాతాలో జమ చేశారన్నారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ కూటమి ప్రభుత్వం ఎల్లపుడు తోడుంటుందని తెలిపారు.ఈ సందర్భం గా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,ఏవో నాగేశ్వర్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, మండల జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి. జేఏసీ







**ఓబులవారిపల్లి నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్.**

రాజంపేటను జిల్లా కేంద్రంగ ప్రకటించాలని రాజంపేట కోడూరు నియోజకవర్గాల జాయింట్ యాక్షన్ కమిటీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు, శనివారం శనివారం జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం రైల్వే కోడూరు పట్టణంలోని సిగ్గేశ్వర కళ్యాణమండపం లో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ శాసనసభ్యులు రాష్ట్రప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పాల్గొన్నారు,రాజంపేట జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ప్రకటించాలని అంతేకాకుండా అన్ని వనరులు సమతుల్యంగా ఉన్నటువంటి రాజంపేటని జిల్లా కేంద్రం చేయాలన్నారు రైల్వే కోడూరు ప్రజలు జిల్లా కేంద్రం రాయచోటికి వెళ్లాలంటే 90 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని సరైన బస్సు సౌకర్యం లేదని జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రెండు బస్సులు మారాల్సి వస్తుందని సమయం ఎంతో వృధా అవుతుందని సరైన సౌకర్యాలు లేక ఈ ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జేఏసీ కోరికను మన్నించాలని జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని కోరారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి రాజంపేట, రైల్వే కోడూరు ప్రజల యొక్క మనోభావాలను వారికి తెలియపరచి న్యాయం జరిగే విధంగా చూస్తానని ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలియజేశారు,, రాష్ట్రంలోని రెండవ ఆదాయ కేంద్రంగా ఉన్న మంగంపేట ఏపీఎండిసి మన నియోజకవర్గంలో ఉండడం మనకు కలిసి వచ్చే అంశమని తాను ఒక ఎమ్మెల్యే గానే కాకుండా సామాన్య ప్రజలలో ఒకరిగా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి విన్నవిస్తానని సమావేశంలో అరవ శ్రీధర్ జే ఏ సి కి హామీ ఇచ్చారు

అనంతరం జేఏసీ సభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కి వినతి పత్రం అందజేసి సమస్యలను తెలియపరిచారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర %చీణూ% కూటమి నాయుకులు పాల్కొన్నారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే





**గడివేముల ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**గడివేముల మండలం గని గ్రామం లో శనివారం రైతు "వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల" ఆధ్వర్యం లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామం లో రైతుల ఇంటింటికి తిరిగి రైతన్నా-మీకోసం పా%శీ%ప్లెంట్ పేపర్ లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం లో రైతులకు అండగా అమలుచేసిన పథకాల గురించి పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అవగాహన కల్పించారు, అనంతరం గ్రామ%శీ% లో పారిశుధ్య సేకరణ నూతన ట్రాక్టర్ నీ ప్రారంభించారు అలాగే పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యం లో పశువుల దాన సబ్సిడీ కింద రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు గౌరు వెంకటరెడ్డి, అభిమానులు పాల్గొన్నారు

# ఓర్వకల్లుమండల ప్రజా పరిషత్, సర్వ సభ్య సమావేశం






**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**

శనివారం, ఓర్వకల్లు ఎంపీడీవో కార్యాలయం యందు మండల పరిషత్ అధ్యక్షులు తిప్పన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ,ఈ సమావేశం నందు ప్రభుత్వం ద్వారా చేపట్టవలసిన వివిధ పథకాలపై గురించి ప్రజాప్రతినిధులకు వివరించడం జరిగింది, అందులో భాగంగా బాల్యవివాహాల ను అరికట్టడంపై అధికారులు ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని అంగన్వాడీ అధికారులు తెలియజేశారు, ఉయ్యాలవాడ ఎంపిటిసి సభ్యులు ఉయ్యాలవాడ గ్రామంలో కాలువలు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు, డ్రైనేజ్ కాలవను ఏర్పాటు చేయాలని సభ ధృష్టికి తీసుకొని రాగా మండల అధ్యక్షులవారు క్షేత్ర పర్యటన చేసి అంచనాల తయారు చేయవలెనని తెలిపారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పత్తి మొక్కజొన్న ఉల్లి రైతులకు పంట నష్టపరిహారాన్ని అందజేయవలెనని అలాగే గిట్టుబాటు ధర కల్పించుటకు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొని రావడం జరిగినది. అధికారులు ప్రజాప్రతినిధులు సమయంతో గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే సత్వరం పరిష్కరించుకొని గ్రామ అభివృద్ధికి తోడుండాలని తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు రంగనాథ్ గౌడ్ మండల అధ్యక్షులు తిప్పన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో నాగ అనసూయ అగ్రికల్చర్ అధికారులు వివిధ శాఖల అధికారులు ఆయా సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొనడం జరిగినది

# బూతు పటిష్ట కార్యక్రమం

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**




శనివారం ఓర్వకల్ మండలంలోని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,సూచనల మేరకు బూతు పటిష్ట కార్యక్రమంలో భాగంగా బూతు అబ్జర్వర్ జీవుల నాయక్ %GCC% డైరెక్టర్ఓర్వకల్లు మండల కన్వీనర్ దుగ్గపూటి నాగిరెడ్డి ,బూతు , క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు పర్యటించడం జరిగినది. గ్రామంలోని అక్కడ ప్రజలను కలిసి బూతులో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండలం కో కన్వీనర్ సుధాకర్, శకునాల మురళీధర్ రెడ్డి, అభిమన్యుడు, రాజశేఖర్ చౌదరి, మన్మధరావు,కాల్వ రజాక్ భాష, జాకీర్ భాష,మధు,భాస్కర్ రెడ్డి , సి .నారాయణ రెడ్డి , పుల్లయ్య,ఎల్ల సుబ్బా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం.

## శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయం ఈవో రామాంజనేయులు.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం లో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో శనివారం ఆలయం ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నంద్యాల బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు బ్లడ్ బ్యాంక్ అచ్చు మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని పిలుపునిచ్చారు. ఈరోజు శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరాన్ని ఈవో రామాంజనేయులు ప్రారంభించి వారే స్వయంగా రక్తదానం చేయడం అనేది మంచి పరిణామమని ఇలానే ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు



రావాలని కోరారు. అలాగే పలువురు భక్తులు దైవ దర్శనంతో పాటు స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన ఆలయ ఈవో రామాంజనేయులు,భక్తులు రక్త దాతలను బ్లడ్ బ్యాంక్ తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆలయ ఈవో రామాంజనేయులు మాట్లాడుతూ నంద్యాల బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఈరోజు శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ప్రతి ఒక్కరూ రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు,రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు,మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. రక్త సేకరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్న నంద్యాల బ్లడ్ బ్యాంక్ సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా ఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, నంద్యాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు పలువురు ,పాల్గొన్నారు.

# శ్రీ మూల పెద్దమ్మ ఆలయ కమిటీ నెంబర్లు చైర్మన్ ప్రమాణస్వీకారం కి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే





**గడివేముల ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారంగడివేముల మండల కేంద్రం లో శ్రీ శ్రీ శ్రీ మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మరియు నెంబర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమ%శీ% లో ఆలయ కమిటీ చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి,ఆలయ కమిటీ నెంబర్లు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 3 న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహణ

## నూతన వస్త్రాలు, అవసరమైన వారికి చక్రాల కుర్చీలు,కుట్టుమిషన్లు, వినికిడి యంత్రాల పంపిణీ

**నంద్యాల బ్యూరో, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో డిసెంబర్ మూడవ తేదీ స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో తెలిపారు.వెయ్యి మంది పైగా దివ్యాంగులు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నారని, వచ్చిన వారందరికీ నూతన వస్త్రాలు, అవసరమైన వారికి చక్రాల కుర్చీలు, మోటార్ తో పని చేసే కుట్టుమిషన్లు,వినికిడి యంత్రాలు, చంక కర్రలు, దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు,ప్రత్యేక పాఠశాలల విద్యార్థులకు నిత్యావసర



వస్తువుల కిట్లు దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు.హాజరైన వారికి ఓంకార క్షేత్రంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు.దివ్యాంగులకు సహకరించడానికి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి.క్యాడేట్లు పాల్గొంటున్నారని వివరించారు.రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్, అధికారులను, ఐఎంఏ, లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఈ ఉత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించినట్లుగా తెలిపారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొనవలసిందిగా నంద్యాల ప్రాంతంలోని దివ్యాంగులను ఆహ్వానించారు.ఈ పాత్రికేయ సమావేశంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య,ఉపాధ్యక్షులు వెంకటరావు,ప్రధాన కార్యదర్శి రామలింగం,కార్యాలయ కార్యదర్శి అలా మధు,సంయుక్త కార్యదర్శులు ఇంతియాజ్,వీర భరతుడు,కార్యవర్గ సభ్యులు చలపతి,దుర్గారావు దుర్గారావు,కరీముల్లా పాల్గొన్నారు.

# అట్టహాసంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడల పోటీలు



డిసెంబర్ 3 న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భముగా దివ్యాంగుల ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ .రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి తదితరులు

**అనంతపురం క్రీడలు, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం 2025 డిసెంబర్ 3 వతేదీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎందులోనూ తీసిపోరని, వాళ్ళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని, వారికి విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ ద్వారా అన్ని సహాయ పరికరాలు తప్పక అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలకు రావడం ఎంతో సంతోషకరముగా ఉందని, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలలో వారికి రావాల్సిన రిజర్వేషన్ తప్పక పాటించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగా రాంప్స్, మరియు లిఫ్ట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు. ప్రతి ఒక్కరు యు డి ఐ డి కార్డును తప్పక పొందాలని కోరారు. విభిన్న ప్రతిభావంతుల్లో దాగి ఉన్న అసాధారణ ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో ఉపకరిస్తాయని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన తెలిపారు. ఇందులో రన్నింగ్ 100 మీటర్స్, షాట్ ఫుట్, డిస్కస్ త్రు, లాంగ్ జంప్, సాఫ్ట్ బాల్ ఆటలు నిర్వహించగా, విభిన్న ప్రతిభావంతులు సుమారు 500 మంది క్రీడల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎస్డీఓ మంజుల, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ సిబ్బంది మరియు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు డివిజన్ టోర్నమెంట్ ఎంపిక కొరకు ఘనంగా ఓర్వకల్లు మండల ఉపాధ్యాయుల క్రీడలు







**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం, మండల ఉపాధ్యాయుల క్రీడల సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్లు క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభించబడ్డాయి. మండల స్థాయి క్రీడలను ఓర్వకల్లు మండల విద్యాశాఖాధికారి ఓంకార్ యాదవ్ మరియు ఓర్వకల్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి రామచంద్ర రెడ్డి ప్రారంభించారు. పురుష ఉపాధ్యాయుల క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ క్రీడలలో పాల్గొనడానికి మండలములోని 63 మంది ఉపాధ్యాయులు రావడం జరిగినది. వీరిలో మంచి ప్రతిభ కలిగిన వారిని ఓర్వకల్ మండల టీంకు సెలక్షన్ చేయడం జరిగినది . ఇక్కడ సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు డిసెంబర్13,14, తేదీలలో కర్నూలులో జరిగే డివిజన్ స్థాయి ఆటల పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది అని మండల విద్యాశాఖాధికారి ఓంకార్ యాదవ్ తెలియజేశారు . అదేవిధంగా మీదివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్ యాదవ్ మండల టీంకు ఎంపికైన ఉపాధ్యాయులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ ను స్పాన్సర్ చేస్తానని ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రధానోపాధ్యాయులు బయన్న ఓర్వకల్లు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్, స్కూల్ అసిస్టెంట్ నాన్ లాంగ్వేజెస్ మరియు ఎస్.జి.టి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఏడిసిఏ నూతన సెక్రటరీగా ఎన్నికైన యుగేందర్ రెడ్డి

### శుభాకాంక్షలు తెలియజేసిన పేరెంట్స్

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన సెక్రటరీగా యుగేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికైన యుగేందర్ రెడ్డిని పేరెంట్స్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.
శనివారం నూతన సెక్రటరీగా అవకాశం కల్పించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ గారికి సెక్రటరీగా ఎన్నికైన యుగంధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సెక్రటరీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడా రంగంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారన్నారు. అలాంటి వారికి అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఆ వైపుగా కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్డిటి క్రీడా సేవలను ముందుకు తీసుకువెళ్లడంలో తన వంతు బాధ్యతగా తన కర్తవ్యాన్ని నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని, తనకు ఈ అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



### ఆర్ డి టి క్రీడా సంస్థ అదునాతన సౌకర్యాలతో శిక్షణ

డా " సిగిలిరేవు రామాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్ డి టి సంస్థ అందిస్తున్న క్రీడా సేవలు వెలకట్టలేనివని తెలియజేశారు. అందులో భాగంగాపల్లెల నుంచి ఎంతో మంది క్రీడాకారులను తీసుకొని వచ్చి అత్యంత అదునాతన సౌకర్యాలతో శిక్షణ ఇచ్చి గొప్ప క్రీడాకారులను తయారుచేస్తోందని , క్రీడాకారులు వాటిని అందిపుచ్చుకొని క్రీడా రంగాలలో అద్భుతంగా రాణించాలని వారు కోరారు. క్రీడా సేవలను అందిస్తున్న ఆర్ డి టి సంస్థ కరువు నేలలో పేద క్రీడాకారులకు ఓ వరమన్నారు. మన జిల్లాలో ఆర్డిటి సంస్థ క్రీడా ప్రాంగణం ఉండడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించిన ఆర్ డి టి సంస్థకు జిల్లా ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విన్సెంట్ ఫెర్రర్ అని కితాబిచ్చారు. అనంతపురం జిల్లా ప్రజలు ఆర్డిటి సంస్థకు ఎప్పుడు రుణపడి ఉంటామని వారు తెలియజేశారు.శనివారం ఏడిసిఏలో నూతనంగా ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో క్రికెట్ క్రీడలో అత్యంత అనుభవం ఉన్న యుగేందర్ రెడ్డిని నూతన సెక్రటరీగా ఎన్నిక చేయడం పట్ల పేరెంట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యంగళశెట్టి గణేష్, మల్లికార్జున, సురేష్, నాగరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీ అవార్డు గ్రహీత ఆర్డిటి సందర్శన

## స్వాగతం పలికిన డైరెక్టర్ మోంచో, విషాల ఫెర్రర్





**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రఖ్యాత భారతీయ సంగీత స్వరకర్త, పర్యావరణవేత్త, మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత, పద్మశ్రీ అవార్డు గ్రహీత రికీ కేజ్ శనివారం ఆర్ డి టి హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలను సందర్శించారు. ఈ సందర్భంగా కేజ్‌ను ఆర్ డి టి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్, మహిళా సాధికారత డైరెక్టర్ విషాల ఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు స్వాగతించారు. ఆర్ డి టి యొక్క కార్యక్రమాలు, దాని కార్యాచరణ రంగాలలో సంస్థ యొక్క పని గురించి, ముఖ్యంగా వైకల్యాలున్న పిల్లలు, యువతకు విశ్వాసం, సమానత్వం, అవకాశాలను బలోపేతం చేయడంలో క్రీడ, సమ్మిళిత విద్య పాత్ర గురించి చర్చించారు. హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్‌ను సందర్శించిన సందర్భంగా కేజ్ వైకల్యం ఉన్న పిల్లలతో సంభాషించారు. తరగతి గది కార్యకలాపాలను పరిశీలించారు. అందుబాటులో ఉండే సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ఆర్ డి టి చేస్తున్న ప్రయత్నాల గురించి తెలుసుకున్నారు. అనంతరం అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో ఆయన యువ అథ్లెట్లతో సమావేశమయ్యారు. నిర్మాణాత్మక, సమగ్ర క్రీడా కార్యక్రమాలు పిల్లలు విలువలు, స్థితిస్థాపకత నాయకత్వాన్ని పెంపొందించడానికి ఎలా సహాయపడుతున్నాయో ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా కేజ్ మాట్లాడుతూ"అనంతపురంలోని గ్రామీణాభివృద్ధి ట్రస్ట్‌ను సందర్శించడం ఒక అదృష్టమని తెలియజేశారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని సౌకర్యాలను తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. జాతీయ స్థాయి టోర్నమెంట్‌ను చూసే అవకాశం కూడా నాకు లభించిందని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అధిక-నాణ్యత క్రీడా కార్యకలాపాలను చూడటం చాలా గొప్పదని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాల ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ కూడా అంతే స్ఫూర్తిదాయకంగా ఉందని కితాబిచ్చారు. స్టెమ్ లెర్నింగ్, భాషా అభివృద్ధి లేదా వ్యక్తిగతీకరించిన సంరక్షణ ద్వారా వైకల్యం ఉన్న పిల్లలకు అందించే మద్దతు అసాధారణమైనదన్నారు. క్రీడ, సమగ్ర విద్య ద్వారా ఇక్కడ జరుగుతున్న పనికి నిజంగా బలమైన మద్దతు అవసరమని తెలియజేశారు. అనంతరం ఆర్ డి టి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ ఈరోజు మా క్యాంపస్‌లలో రికీ కేజ్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అన్ని రంగాలలో ముఖ్యంగా సమ్మిళిత విద్య, క్రీడలలో ఆర్డిటి యొక్క పనిని రికీ కి వివరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆర్డిటి కార్యక్రమాలపై ఆయనకున్న ఆసక్తి మేము చేసే పనికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

## ప్రజా సంఘాల పేరుతో బెదిరింపుదారుల నుండి

# వ్యాపారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

### పబ్బతి వేణు పై నిరాధార ఆరోపణలు తగదు.

**పబ్బతి వేణు పై అసత్య ఆరోపణలు చేస్తే ధర్నాకు దిగుతాం- రెడీమేడ్ మర్చంట్స్ అసోసియేషన్.**

**వేల మందికి ఉపాధి కల్పిస్తున్న పబ్బతి వేణు పై పన్నుతున్న కుట్రలను మంత్రి ఫరూక్ జోక్యం చేసుకోనీ అడ్డుకోవాలి.**



**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** ఫోటో ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ పెట్టుబడులను పెట్టాలని వ్యాపారస్తులను ఆహ్వానిస్తూ, వారికి కావలసిన అన్ని అనుమతులను మౌలిక సదుపాయాలను ప్రభుత్వం వారే ఉచితంగా ఏర్పాటు చేస్తున్న ప్రస్తుతరణంలో.. గత దశాబ్ద కాలంగా పీఏవీ గ్రూపు సంస్థల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు పబ్బతి వేణుగోపాల్. తన సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ న్యాయబద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న పీఏ వి గ్రూపు చైర్మన్ పబ్బతి వేణు పై కొందరు ప్రజా సంఘాల, పార్టీల పేరుతో కొందరు పనిగట్టుకుని నిరాధార అవినీతి,అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బతి వేణు పై బురద చల్లాలని కొందరు ప్రయత్నిస్తున్నారని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల ప్రజలు కోరుతున్నారు. పిఏవి గ్రూప్ సంస్థల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూనే సామాజిక సేవ కార్యక్రమాలు, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న పబ్బతి వేణు పై కొంతమంది వ్యక్తులు నిరాధార ఆరోపణలతో పబ్బతి వేణు ప్రతిష్ట దిగజార్చాలని చూస్తున్నారని ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల ప్రజలు వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వ్యాపారులపై కొందరు



పనిగట్టుకుని చేస్తున్న అసత్యారోపణల పై మంత్రి ఎన్ఎండి ఫరూక్ కలగజేసుకొని బెదిరింపు దారుల నుండి వ్యాపారులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## డోన్-ప్యాపిలి మండలాల్లో నీటి వనరుల

# అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారిగణియా -డోన్ ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ చెరువుల సందర్శన

**నంద్యాల బ్యూరో, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** డోన్ నియోజకవర్గంలో సాగు నీరు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డితో కలిసి హెచ్ఎన్ఎస్ఎస్ (HNSS) ప్రధాన కాలువ ద్వారా నీటితో నింపబడిన డోన్, ప్యాపిలి మండలాల్లోని అబ్బిరెడ్డిపల్లి, వెంగలాంపల్లి, పిఆర్ పల్లి, గుడిపాడు, చంద్రపల్లి హుసేనాపురం గ్రామాలకు సంబంధించిన చెరువులు, ట్యాంకులను విస్తృతంగా పరిశీలించారు. డోన్ మండలంలోని వెంకటాపురం తుమ్మల చెరువు వద్ద ప్రత్యేక జలహారతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యేతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటిస్తూ వారి సాగు అవసరాలు, నీటి అందుబాటు, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. రైతుల అభ్యర్థనలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులుండగా, అందులో నంద్యాల జిల్లాకు చెందిన 35



చెరువుల్లో 7 చెరువులకు హంద్రీ%-%నీవా సుజల స్రవంతి ద్వారా నీరు అందకపోవడంతో తాను ప్రత్యక్షంగా పరిశీలన చేపట్టినట్టు వివరించారు. నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. మండలాల వారీగా చెరువుల నింపుదల, వాటికి నీటి సరఫరా పరిస్థితులపై మైనర్ ఇరిగేషన్ అధికారులతో సమీక్షించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు ఉన్న అడ్డంకులు తొలగించి రైతులకు సాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని మైనర్ ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెరువుల చుట్టుపక్కల పెరిగిన ముళ్ల కంచెలు, అడవి చెట్ల తొలగింపుకు ప్రత్యేక నిధులు కేటాయించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. చెరువులను సుందరీకరించి, గ్రామాల పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. దాదాపు 120 గ్రామాలకు చెరువులు సమీపంలో ఉన్నప్పటికీ కొన్ని చోట్ల తాగునీరుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన కలెక్టర్, ఇందుకు అవసరమైన నిధుల అంచనాలను మైనర్ ఇరిగేషన్ శాఖ సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాలకు తాగునీరు అందుబాటులోకి వచ్చేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువులన్నీ నింపుకోవడం ద్వారా వాటర్ టేబుల్ పెరగడంతో పాటు బోర్లు కూడా రీఛార్జ్ అవుతాయని కలెక్టర్ తెలిపారు. వెంకటాపురం నుండి మల్లెంపల్లెకు వెళ్లే మార్గంలో రహదారిపై నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో... ఆ దారిని ఉపయోగించే గ్రామాల ప్రజలు సుమారు 1500 మంది రైతులు రోజూ పొలాలకు తిరగాల్సి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని...బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, తగిన ప్రతిపాదనలు పంపించి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి కోసం నీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. డోన్ ఆర్డిఓ నరసింహులు, తాసిల్దార్ లు, మైనర్ ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ వెంట వున్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్, ఎస్పీ -మత్తు పదార్థాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోండి

**నంద్యాల క్రైం, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుంటూ, వాటి నివారణకు కఠిన చర్యలు చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గనియా స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్సీ/ఎస్టీ కోర్టు %-% కర్నూలు) వై. శ్రీహరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు, మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మత్తు పదార్థాల అరికట్టడంలో మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో




ఉపాధ్యాయులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని, విద్యాసంస్థల స్థాయిలోనే నివారణ చర్యలు బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి నేరుగా సమాచారం సేకరించేందుకు ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ నెంబరు (9552300009) వంటి పద్ధతులను అమలు చేస్తుందనీ, ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చిన సమాచారం మేరకే జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వబడుతోందన్నారు. మత్తు పదార్థాల విక్రయం, వాడకం, రవాణాపై ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యవేక్షణను మరింత బలపరచాలని పోలీసు, ఎక్సైజ్ అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్



షెరాన్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల స్థాయిలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణలో మూలాలను గుర్తించి అరికట్టడం అత్యంత కీలకమైందని, దీనివల్ల పెద్ద సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యాసంస్థల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, చర్యలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం పెంచుతున్నామని చెప్పారు. రైల్వే స్టేషన్లు, రవాణా వాహనాలు, ప్రజా ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## చంద్రబాబు సంక్షేమ పథకాలకు...

# రైతన్నలే వారసులు.

### నంద్యాల జిల్లా టీడీపీ నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, రైతన్నలే వారసులని నంద్యాల జిల్లా టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను రైతులకు అందించిన ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియం చేసుకొని డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలని రైతులను కోరారు. సంరక్షణల కోసం ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టి రైతాంగానికి అండగా నిలిచిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేననిఅన్నారు ,రైతాంగానికి ఏ మేలు చేయాలన్నా కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమన్నారు. పార్టీలకు అతీతంగా రైతాంగానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

## కూటమి ప్రభుత్వంలో...రైతులకు పెద్దపీట.

### 12 వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి చంద్రశేఖర్.



**నంద్యాల బ్యూరో,నవంబరు 29,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ 12వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు గాలి చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సాయం, డ్రిప్ ఇరిగేషన్, గోకులం షెడ్లు, హార్టికల్చర్ రైతులకు ప్యాక్ హౌస్ అంతేకాకుండా రైతుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం చూపేందుకు గాను సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ వచ్చేనెల డిసెంబర్ మూడవ తేదీ వరకు వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి వార్డ్ లో గ్రామంలో నిర్వహిస్తూ ఏడు రోజులపాటు రైతు సేవ కేంద్రాన్ని యూనిట్గా తీసుకొని 24 నుంచి 29 వరకు రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రత్యక్ష పరామర్శ చేపడుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జిల్లాకు రూ.105.66 కోట్ల రోడ్ల నిర్మాణ నిధులు మంజూరు

### త్వరలో ప్రారంభమయ్యే 30 రోడ్ల పనులు - కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)** జిల్లాలో పాడైపోయిన రోడ్ల నిర్మాణానికి రోడ్లు-భవనాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.105.66 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వెల్లడించారు. మొత్తం 222.18 కిలోమీటర్ల పొడవులో 30 రోడ్ల పనులకు ఈ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా:ధనాపురం – హొళగుంద రోడ్ (25.80 కి.మీ) : రూ. 13.70 కోట్లుబైచిగేరి – పెద్దకడుబూరు రోడ్ (13.75 కి.మీ) : రూ. 6.40 కోట్లుఎమ్మిగనూరు – మాలపల్లి – కోసిగి రోడ్ (12.00 కి.మీ) : రూ. 7.40 కోట్లుత్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రహదారులు-భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి. మహేశ్వర రెడ్డికి సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించడం అభినందనీయం

**పదవి విరమణ పొందిన పోలీసులను సన్మానించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**




**నంద్యాల క్రైం, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలో రిటైర్మెంట్ కాబడిన పోలీసులకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో, సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవివిరమణ పొందడం అభినందనీయమని, మీ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తెలిపారు. పదవి విరమణ పొందిన ముకుందారెడ్డి హెడ్ కానిస్టేబుల్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నంద్యాల, 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో నియామకం పొందడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం అనగా 37 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలందించడం జరిగింది. నాగేంద్రుడు ఆర్ముడు రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ నంద్యాల, 1994 సంవత్సరంలో పోలీస్ శాఖలో ఏపిఎస్పీ కానిస్టేబుల్‌గా నియమించడం జరిగింది. అనంతరం 2009 సంవత్సరంలో ఆర్ముడు రిజర్వ్ కన్వర్షన్ పొంది 2020 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందడం జరిగింది. సుమారు పోలీస్ శాఖకు 31 సంవత్సరాలు సేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. మీరు సుదీర్ఘకాలం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీసు శాఖకు సేవలందించడం ఎంతో గర్వంగా ఉందని,మీరందరూ పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, జిల్లా సాయుధ బలగాల డీఎస్పీ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అందోలు మగ్దూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు







**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మగ్దూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ను విలేకరులు ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి అసోసియేషన్ కమిటీని కూడా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రసిద్ధిగాంచిన వన దుర్గామాత ఆలయంలో రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలతో ఆ యూనియన్ విలేకరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంతోపాటు నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణస్వీకారం ఉత్సవం అలాగే సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, నూతన అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అలాగే విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమానైనా చేపడతామని వారు అన్నారు. ప్రభుత్వపరంగా అందే జర్నలిస్టుల సంక్షేమ ఫలాలను యూనియన్ సభ్యులందరికి అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టులపై, గ్రామీణ ప్రాంత విలేకరులపై సమాజంలో జరుగుతున్న దాడులు గాని అక్రమ కేసులను కానీ సహించేది లేదని పేర్కొన్నారు. తమ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. విలేకరులు ఒకవైపు ప్రజా సమస్యలను మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను అందరికీ తెలిసే విధంగా వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడని పడే విధంగా వార్తలు రాస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా వార్తలు ఇవ్వాలని వారు సూచించారు. త్వరలోనే జోగిపేట పట్టణంలో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవాధ్యక్షులు చాపల సత్యం ముదిరాజ్, తో



పాటు నూతన కమిటీ నూతన కమిటీ అధ్యక్షులు మెట్టు రమేష్, ఉపాధ్యక్షులు జెల్ల భాగయ్య, ప్రధాన కార్యదర్శి బేగారి దాసయ్య, సంయుక్త కార్యదర్శి మేకటి ప్రేమ్ కుమార్, కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సహాయ కార్యదర్శి సుకుమార్, ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, కోశాధికారి తమ్మలి సంగమేశ్వర్, మైనార్టీ సెల్ కార్యదర్శి షాహేద్ పాష, సలహాదారులు కూసంగి మహేష్, బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా మక్షుద్, ఖలీల్, నాగరాజు, దానంపల్లి సత్యం, ప్రభాకర్, మల్లేశం గౌడ్, రాజు, యాదగిరి, ప్రవీణ్ కుమార్, జయసింహ, సత్య కృష్ణ, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ వేయడానికి సర్వం సిద్ధం..

- రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి



**రాయికల్ పట్టణం నవంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**గ్రామ పంచాయతీ ఎన్నికలు భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్కు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు హాజరయ్యారని రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి తెలిపారు రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఊండగా 10 క్లస్టర్ గ్రామాపంచాయతి లను ఎ%శీ%పిక చేశామని 32మంది సర్పంచ్లకు 276 వార్డ్మెంబర్లకు అక్కడ నామినేషన్ వెయ్యాలి అని ఆయన అన్నారు ఆదివారం నుండి సర్పంచులకు వార్డు మెంబర్లకు నామినేషన్లు వేయడానికి సర్వము సిద్ధం చేసాము ఎలాంటి అవంచనియ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బ%శీ%దొబస్త్ ఏర్పాటు చేస్తున్నామని చిరంజీవి తెలిపారు ఈరోజు సామాగ్రి అన్ని సెట్ చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పేల్లి పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్



**రాయికల్ పట్టణంనవంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రం లో పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరిపేల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ తక్కువ ఖర్చుతో మరియు ఖర్చు లేని బోధనోపకరణాలను రూపొందించి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది అభయ్ రాజ్ జిల్లా విద్యాశాఖాధికారి రాము చేతుల మీదుగా ప్రశంసా పత్రం జ్ఞాపిక అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.

## అల్లీపూర్ పంట పొలాలను పొలాస వ్యవసాయ శాస్త్ర వేత్తల పరిశీలన



**రాయికల్ పట్టణం నవంబర్29,( రిపబ్లిక్ న్యూస్)**పొలాస పరిశోధన వ్యవసాయం కేంద్రం వారు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం దత్తాత గ్రామము అల్లీపూర్ లో మొక్కజొన్న, పసుపు మరియు పల్లి పంటపొలాలను పొలాస శాస్రవేత్తలు డా. పి. స్పందన, వై. స్వాతి మరియు శ్రీలక్ష్మి సందర్శించారు మొక్కజొన్న లో కత్తెర పురుగు ఉధృతిని గమనించి క్లోరంత్రానిలిప్రోల్ 0.3 మీ. లి లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా ల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అదేవిధంగా పసుపలో ఆకుమాడు తెగులకు ప్రొపికొనాజోలు 1 మీ. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలనీ సూచించారు ఈ క్షేత్ర సందర్శనలో ఏ. ఇ. ఓ సతీష్, కొల్లూరి నర్సయ్య, భూమయ్య, నరేష్ రైతులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసిన డిప్యూటీ డిఎంహెచ్ ఒ డా. జైపాల్ రెడ్డి



**రాయికల్ పట్టణం, నవంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రం క్యాంప్ కార్యాలయంలో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డా జైపాల్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పల్లెలలో పేదలకు ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరచాలని ఆయన కోరారు

## భూపతిపూర్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పలువురిని పరామర్శ



**రాయికల్ పట్టణం నవంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్రెడ్డి తండ్రి నారాయణరెడ్డి మరణించడంతో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే భూపతి పూర్ సింగల్ విండో చైర్మన్ ముత్యమ్ రెడ్డి తండ్రి ఏనుగు చిన్నారెడ్డి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరమర్శించి ధైర్యం చెప్పారు ఎం ల్ ఎ తొ రాయికల్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మోర హనుమాన్లు రాయికల్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నే రాజరెడ్డి బోర్నా పెల్లి కోల శ్రీనివాస్ రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్రావు మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు నిమ్మల శేఖర్ రెడ్డి క్యాతం రాజిరెడ్డి జక్కుల పృథ్వి కోరుట్ల శేఖర్ కుడుకరాజు తదితరులు పాల్గొన్నారు ఇది ఇలా ఉండగా బోర్నా పెల్లి మాజీ సర్పంచ్ పాదం రాజు తండ్రి మల్లయ్య మరణించడంతో వారి పార్థిక దేహానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పుష్పాంజలి గాట్టించి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్

-రౌతు రాధాకృష్ణ వృక్ష శాస్త్రంలో డాక్టరేట్



**రాయికల్ పట్టణం నవంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
కరీంనగర్ స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు మరియు సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రౌతు రాధాకృష్ణ నేడు పీహెచ్డీ పూర్తి చేశారు వీరు మహారాష్ట్రలోని శ్రీ రామానంద తీర్థ మరాఠవాడ విశ్వవిద్యాలయంలో వృక్ష శాస్త్ర విభాగంలో ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ ఆఫ్ సీడ్ బార్నే ఫంగల్ డిసీస్ ఆఫ్ పిజియన్ పి ఖజానాస్ కజాన్ కంది మొక్కల్లో విత్తనాలు ద్వారా జనించే వ్యాధుల సమీకృత నిర్వహణ మరియు నిర్మూలన అని శీర్షిక పైన గత ఐదు సంవత్సరాల కాలం పరిశోధనలు కొనసాగించి నేడు దిగ్విజయంగా పీహెచ్డీ ని పూర్తి చేశారు

వీరికి పీహెచ్డీ సూపర్వైజర్ గా అనగా గైడ్ గా ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ జగన్మోహన్ రెడ్డి ప్రొఫెసర్, ప్రిన్సిపల్ రామానంద తీర్థ మరాఠ్వాడ విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల వీరితో పాటుగా సహ గైడిగా ప్రొఫెసర్ పివి పవర్ వ్యవహరించారు డాక్టర్ బి.ఎస్ సుర్వా సే సైన్స్ డీన్ కం డైరెక్టర్ డాక్టర్ రాధాకృష్ణ పీహెచ్డీ అవార్డును ప్రకటించారు పీహెచ్డీ పూర్తి చేసిన డాక్టర్ రౌతు రాధాకృష్ణను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ ఎస్ ఆర్ ఆర్ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి నితిన్, డాక్టర్ తాళ్లపల్లి రాజయ్య, వృక్ష శాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్, వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు సహాధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ తాహీర్ హుస్సేన్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ బుంగ తిరుపతి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి, జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కిరణ్ మై కామాద్రి, గ్రంథాలయ విభాగాధిపతి డాక్టర్ గట్ల కృష్ణారెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, క్రీడా విభాగాధిపతి డాక్టర్ బండి అశోక్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ వి రాజేశం, డాక్టర్ మెట్టు వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రకాష్ డాక్టర్ టి కరుణాకర్, డాక్టర్ కట్ట వేణు తదితర అధ్యాపకులు అభినందించారు మరియు హర్షం వ్యక్తం చేశారు. వీరితో పాటుగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి నితిన్, డాక్టర్ తాళ్లపల్లి రాజయ్య, వృక్ష శాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్, వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు సహాధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ తాహీర్ హుస్సేన్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ బుంగ తిరుపతి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి, జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కిరణ్ మై కామాద్రి, గ్రంథాలయ విభాగాధిపతి డాక్టర్ గట్ల కృష్ణారెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, క్రీడా విభాగాధిపతి డాక్టర్ బండి అశోక్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ వి రాజేశం, డాక్టర్ మెట్టు వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రకాష్ డాక్టర్ టి కరుణాకర్, డాక్టర్ కట్ట వేణు తదితర అధ్యాపకులు అభినందించారు మరియు హర్షం వ్యక్తం చేశారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఆకుల శ్రీలత రౌతు డాక్టర్ రౌతు మేఘన రౌతు సాయికిరణ్ మరియు ఇతర కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ రౌతు రాధాకృష్ణ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహ అధ్యాపకుల తోడ్పాటు, పరిశోధన పైన మక్కువ, కరోనా కాలం నుంచి ఇప్పటివరకు అలుపెరగని ప్రయత్నం నేడు పిహెచ్డి రూపంలో ఫలితం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి

## కర్నూలు సర్వజన ఆసుపత్రిలో ఆధునీకరించిన పేయింగ్ బ్లాక్ ప్రారంభం -మంత్రి టి.జి. భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేదలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రి స్థాయి వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. ఆసుపత్రిని అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆసుపత్రిలో రూ. 41 లక్షల వ్యయంతో ఆధునీకరించిన నాలుగు గదుల పేయింగ్ బ్లాక్ను మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి కలిసి ప్రారంభించారు. ఒక సూట్ రూం, మూడు ఏసీ గదులతో రూపుదిద్దుకున్న ఈ బ్లాక్ కార్పొరేట్ ఆసుపత్రి సౌకర్యాలను అందించగలదని మంత్రి తెలిపారు. తరువాత మంత్రి మాట్లాడుతూ...కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని పేయింగ్ బ్లాకులను ఏర్పాటు చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ నుంచి దేశ-విదేశాల్లో ప్రసిద్ధి చెందిన వైద్యులు



అవతరించిన విషయాన్ని గుర్తుచేసిన మంత్రి, వారిని ఆసుపత్రి అభివద్ధికి ఉపయోగిస్తున్నామని అన్నారు. మంచి సౌకర్యాలు, నిపుణుల వైద్యంతో పొరుగు రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి రెండు మూడు టర్మ్లు దక్కితే గుజరాత్లా ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన అభివృద్ధిని సాధించగలదని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ
%సిఎస్ఆర్ నిధుల ద్వారా 41 లక్షలతో నిర్మించిన ఈ పేయింగ్ బ్లాక్ ఆధునిక సదుపాయాలతో సిద్ధమైందని, అవసరమైతే ఐసీయూ తరహాలో కూడా ఉపయోగించుకునే వీలుందని తెలిపారు. డబ్బులు చెల్లించి సేవలు పొందేవారికి అనుగుణంగా చార్జీలు నిర్ణయించనున్నట్లు వెల్లడించారు.
ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ %పేయింగ్ బ్లాక్ అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే సానుకూలంగా స్పందించి తమ టిజివి సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా అండగా నిలిచారని తెలిపారు. మూడు నెలల్లోనే పనులు పూర్తి చేయగలిగామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీబాయి, సిఎస్ఆర్ఎమ్ పద్మజ, ఆర్ఎంఓ వెంకటరత్నం, డీసిహెచ్ఎస్ జఫ్రుల్లా, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, రఘునాథ్ రెడ్డి, జగదీష్, ప్రదీప్, ఏపీఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు
# కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్తారు

**యాలాల మండలం లో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారు..**

**-తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**




**యాలాల.. నవంబర్ 29(.రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజక వర్గం లోని యాలాల మండలం లోని స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీ. ఆర్. ఎస్. పార్టీ మద్దత్తు దారులు గెలవబోతున్నారని తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. నామినేషన్ కు చివరి రోజు శనివారం యాలాల మండలం లోని దేవనూరు, అగ్గనూరు గ్రామాల్లో నామినేషన్ వేసే అభ్యర్థులతో కలిసి ప్రక్రియ లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిందని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి తప్పక గుణపాఠం చెప్పబోతున్నారని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ నామినేషన్ ప్రక్రియ లో రోహిత్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కోహీర్ శ్రీనివాస్, చెన్నారం మాజీ సర్పంచ్ శివ కుమార్, గోరెపల్లి మాజీ సర్పంచ్ రవి గౌడ్, కింగ్ కిరణ్, శేఖర్ రెడ్డి, వెంకటయ్య, సూర్య ప్రకాష్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తా

**: మంత్రి అడ్లూరి -తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరువను : మంత్రి అడ్లూరి**

**-జర్నలిస్టు షఫీకి రూ.50,000 ఆర్థిక సాయం అందించిన మంత్రి -హర్షం వ్యక్తం చేసిన జగిత్యాల జిల్లా జర్నలిస్టులు**

**-పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య -సీనియర్ పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి**




**రాయికల్ పట్టణం, నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఐ న్యూస్ రిపోర్టర్ మమ్మద్ షఫీ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ చికిత్స కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగిత్యాల పాత్రికేయులు తనకు ఎన్నో విధాల సహకరించారని గుర్తు చేశారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుడు షఫీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తాను వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి త్వరగా శస్త్ర చికిత్స జరిగేలా చూడడం జరిగిందన్నారు.ఆసుపత్రి బిల్లు ను కూడా సాధ్యమైనంత మేరకు తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. షఫీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తాను రు.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాను కిందిస్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, పాత్రికేయుల సాధక బాధకాలు తనకు తెలుసునన్నారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విఓషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రిగా ఎదిగానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. జగిత్యాల ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ చంద్ర ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురి కాగా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకొని విద్యార్థి కుటుంబానికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా రూ. 18 లక్షలు ఆసుపత్రి బిల్లు తన మంత్రిత్వ శాఖ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, సీనియర్ పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, జిల్లా యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, హైదర్, సిరిసిల్ల వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, పవిత్ర, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మల్లారెడ్డి, అంజయ్య, మదన్మోహన్, ప్రదీప్, వంశీ, రాజేష్, నారాయణరెడ్డి, మారుతి, లక్ష్మణ్, సామ మహేష్, సట్ట శ్రీనివాస్ ఫజల్, ఇక్రమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివా వివహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రణాళిక

**- విస్తృతంగా అవగాహన సదస్సులు - బాల్య వివాహాలు అరికడదాం**

**కర్నూల్ నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
భారతదేశం అభివృద్ధి చెందాలంటే నేటి బాల బాలికల పైన ఆధారపడి ఉంటుందని అది నెరవేరాలంటే బాల్య వివాహాలను అరికట్టాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల్య వివా వివహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రణాళిక రూపొందించిందని స్ఫూర్తి సమస్య అధ్యక్షులు శివశంకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళికను కర్నూలు జిల్లాలో అమలు చేస్తూ బాల్య వివాహాల ను అరికడదామంటూ అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు . ఇందులో భాగంగానే శనివారం స్థానిక ఎస్పీపీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శివశంకర్ అధ్యక్షతన




అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ 20 25 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహ చట్టం బాల్య వివా ముక్తి భారత్ 100 డేస్ క్యాంపెయిన్ గురించి వివరించారు. నైస్ కంప్యూటర్ అధినేత రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు తర్వాత కౌన్సిలర్ అయినా శ్వేత మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయడం వల్ల ఎలాంటి శిక్షలు ఉంటాయి అనేది వివరించారు ఓ ఆర్ డబ్ల్యు జి శ్వేత మాట్లాడుతూ గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు కోనేరు సిబ్బంది అయినా మునిస్వామి మాట్లాడుతూ బాల్యవివాహాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆఖరి రోజు నామినేషన్ కేంద్రాలు కిటకిట

**పరిశీలించిన యాలాల తహసీల్దార్ వెంకట స్వామి**




**యాలాల.. నవంబర్ 29.(రిపబ్లిక్ న్యూస్).**
వికారాబాద్ జిల్లా యాలాల మండలం లో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కు శనివారం చివరి రోజు కావడం తో సందడి సందడి గా నామినేషన్ కేంద్రాలు. ఈ సందర్బంగా మండలం లోని 12 క్లస్టర్ లలో అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. చివరి రోజు కావడం తో అభ్యర్థులు తమ నామినేషన్ లను రెండవ సారి కూడా దాఖలు చేశారు. ఈ సందర్బంగా శనివారం యాలాల నామినేషన్ కేంద్రాన్ని యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ, సందర్శించి నామినేషన్ ప్రక్రియ ను సజావుగా జరిగేలా చూడాలని రిటర్నింగ్ అధికారులను కోరారు. తహసీల్దార్ వెంకట స్వామీ వెంట డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్, ఆర్. ఐ. శివ చరణ్, ఉన్నారు. అలాగే తాండూర్ రూరల్ సీ. ఐ. ప్రవీణ్ కుమార్ రెడ్డి, యాలాల ఎస్సై విఠల్ రెడ్డి లు కూడా యాలాల మండలం నామినేషన్ కేంద్రాలను సందర్శించినారు.

## ఎమ్మిగనూరులో కారు ప్రమాద బాధితులను పరామర్శించిన
# మంత్రి టి.జి. భరత్, కలెక్టర్ డా. ఏ. సిరి

**గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య శాఖను ఆదేశింపు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 29)**
ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన బాధితులను పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరామర్శించారు.
కర్ణాటకలోని కొల్లార్ జిల్లా బంగారుపేటకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు గంగమ్మ (55), చేతన్ కుమార్ (25) చికిత్స పొందుతున్న వారిని ఆరాతీశారు. వారి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న చికిత్సపై వైద్యుల నుండి వివరాలు తెలుసుకున్నారు. వారికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు మంత్రి, కలెక్టర్ సూచించారు.
ఈ సందర్శనలో ఆసుపత్రి సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు, సి.ఎస్.ఆర్.ఎమ్. పద్మజ, ఆర్.ఎం.ఓ. వెంకటరత్నం, డిసిహెచ్ఎస్ జఫరుల్లా మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

-----------

# కెబిర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్

**నేడు ప్రారంభించనున్న జిహెచ్ఎంసి**

హైదరాబాద్,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)** భాగ్యనగరంలో తొలిసారిగా ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్ అందుబాటులోకి రానుంది. ఆదివారం నుంచి జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ ప్రారంభించనుంది. ఇప్పటికే మల్టీ లెవెల్ పార్కింగ్‌కు ట్రయల్ రన్ పూర్తి చేసింది. నగరంలో ఇదే మొదటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్. ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్‌కు వచ్చేవారితో పాటు చుట్టుపక్కల్లోని స్థానికులు వాహనాలను పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను నిర్మించింది నవ నిర్మాణ్ అసోసియేట్స్. ఒకేసారి 72 కార్లు పార్కింగ్ చేసే సదుపాయం ఉంది. డిజైన్, బిల్డ్,÷నాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ మోడల్‌లో మల్టీ లెవెల్ పార్కింగ్‌ను నిర్వహించనుంది నవ నిర్మాణ అసోసియేట్. ముందగానే పార్కింగ్ బుక్ చేసుకునేందుకుగానూ నావిగేషన్, ఇతర సర్వీసుల కోసం ఒక మొబైల్ యాప్‌ను తీసుకురానుంది.

# ఢిల్లీ పేలుడు నిందితలకు మరో పదిరోజుల జ్యుడిషియల్ కస్టడీ

న్యూఢిల్లీ,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)** ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథెర్, డాక్టర్ సహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగాయ్‌లకు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పాటియాలా హౌస్ కోర్టు శనివారంనాడు ఆదేశించింది. ఇంతకుముందు విధించిన 10 రోజుల కస్టడీ శనివారంతో ముగియడంతో ఈ నలుగురిని కోర్టు ముందు హాజరుపరిచారు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చిన 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'కు సంబంధించి ఇంతవరకూ ఏడుగురికి పైగా అనుమానితులను అరెస్టు చేసారు. ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌కు నేరుగా ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆత్మహుతి పేలుడుకు సంబంధించిన ఆధారాలతో వివిధ రాష్ట్రాల్లో సోదాలు జరుపుతున్నామని, దాడిలో ప్రమేయమున్న వారిని గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దర్యాప్తు సాగిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. కాగా, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి అ÷-దదెకు తీసుకున్న రెండు నివాసాలను కూడా ఢిల్లీ పోలీసులు తాజాగా గుర్తించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ఇళ్లను చాలాకాలంగా గనయి వాడుకుంటున్నాడు. తాను మాజీ సర్పెంచ్‌ననీ, పండ్ల వ్యాపారం చేయాలనుకుంటున్నానని ఆ ఇంటి యజమానికి గనయి చెప్పినట్టు, ఏప్రిల్ నుంచి జూలై వరకూ నెలసరి అ÷-దదెగా రూ.8,000 చొప్పున చెల్లించినట్టు గుర్తించారు.అ ప్రాంతానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే అల్-ఫలా యూనివర్శిటీ ఉంది. అరెస్టు ముందు వరకూ అందులోనే గనయి పనిచేశాడు.

----

# 1నుంచి పార్లమెంట్ శీతాకా సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**

న్యూఢిల్లీ,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది.

# 42 శాతం బిసి రిజర్వేషన్లు పార్టీల నిబద్ధతకు పరీక్ష

**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి



ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ద జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

# అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా అబద్దాల ప్రచారం

## భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు -గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి


న్యూఢిల్లీ,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్– పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ÷సైల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్



చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నా యాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

# శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

## ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు



తిరుమల,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**

గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శృక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభకార్యాలకు మంచిరోజులు లేవని తిరుమల పండితులు చెబుతున్నారు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభముహూర్తం కూడా లేదని అన్నారు. శుభకార్యాలతో పాటు గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలూ వంటివీ నిర్వహించడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో దీనికి సంబంధించిన వ్యాపారాలపైనా ప్రభావం పడనుంది.

# సిపిఎం కార్యకర్త హత్యలో కీలక పరిణామం

## నిందితుడిని పట్టుకునే క్రమంలో పోలీసుల కాల్పులు

## నిందితుడితో పాటు హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

## గంజాయి మాఫియా నడపుతున్న మహిళే సూత్రధారిగా గుర్తింపు



నెల్లూరు,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**: నెల్లూరులో సంచలనం రేపిన పెంచలయ్య హత్య కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్యకేసు నిందితులని పట్టుకునే క్రమంలో నెల్లూరు రూరల్ పోలీసులు కాల్పులు జరపగా ఈ ఘటనలో నిందితుడితో పాటు, హెడ్ కానిస్టేబుల్‌కి కూడా తీవ్రగాయాలయ్యాయి. దీంతో వీరిని వెంటనే జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. నెల్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో పెంచలయ్య అనే వ్యక్తి హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముసుగులు ధరించిన దాదాపు తొమ్మిది మంది.. పెంచలయ్య స్కూటీపై వెళ్తుండగా వెంబడించి దారుణంగా హత్య చేశారు. మృతుడు సీపీఎం ఆర్డీటీ కాలనీ శాఖ సభ్యుడు, ప్రజానాట్య మండలి కళాకారుడు. అయితే, ఈ హత్య చేయించింది ఒక మహిళగా తెలుస్తోంది. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో గంజాయి మాఫియాని నడుపుతున్న అరవ కామాక్షమ్మ అనే మహిళ ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. కామాక్షమ్మ తొమ్మిది సభ్యుల గంజాయి గ్యాంగ్ తో ఒప్పందం కుదుర్చుకుని పెంచలయ్య హత్యకి పురమాయించినట్టు తెలుస్తోంది. నెల్లూరు నగరంలో రెచ్చిపోతున్న గంజాయి గ్యాంగుల అరాచకాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. పెంచలయ్య హత్య విషయం తెలిసిన వెంటనే సీపీఎం నేతలు, కార్యకర్తలు భారీగా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని నినాదాలు చేశారు.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

## మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు



తిరుమల,**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

## ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్



హైదరాబాద్,న**నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**: దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు.

# ‘డిస్కవర్ ఆంధ్ర’ డాక్యుమెంటరీ

## సాయి దుర్గా తేజ్, నవదీప్ సారథ్యంలో డాక్యుమెంటరీ రూపకల్పన

**ప్రాజెక్టుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అటవీ శాఖ పూర్తి సహకారం**

**మన సంస్కృతి, ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చిన సాయి తేజ్**




ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన ప్రకృతి అందాలు, అటవీ సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ‘డిస్కవర్ ఆంధ్ర’ అనే డాక్యుమెంటరీ తెరకెక్కుతోంది. శ్రీకాంత్ మన్నెపురి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్టుకు సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్, యంగ్ హీరో నవదీప్ సారథ్యం వహిస్తున్నారు. ఏపీ అటవీ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో రూపొందుతున్న ఈ డాక్యుమెంటరీ టైటిల్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా సాయి దుర్గా తేజ్ మాట్లాడుతూ, మన సంస్కృతిని, ప్రకృతిని మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. “మన చుట్టూ ఇన్ని అద్భుతాలు ఉన్నాయా అని ఈ డాక్యుమెంటరీ చూస్తే తప్పక అనిపిస్తుంది. పర్యావరణ పరిరక్షణ కోసం 2020లో ‘గ్రీన్ పాస్’ అనే ఎన్జీవో ప్రారంభించాను. నా ‘రిపబ్లిక్’ సినిమాలో కూడా ఇదే అంశాన్ని చర్చించాం. ఈ డాక్యుమెంటరీకి మణిశర్మ మ్యూజిక్ అందించడం సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి ప్రయత్నాలకు ప్రేక్షకులు, మీడియా మద్దతుగా నిలవాలి” అని కోరారు.

హీరో నవదీప్ మాట్లాడుతూ.. ఈ డాక్యుమెంటరీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం ఎలా లభించిందో వివరించారు. “ఆంధ్రలోని వైల్డ్‌లైఫ్‌ను ప్రపంచానికి చూపించాలనే తన కోరికను సాయి తేజ్ నాతో పంచుకున్నారు. నేను వెంటనే ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాను. ఆయన తక్షణమే స్పందించి, ప్రాజెక్టుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేలా చూశారు. 72 నిమిషాల నిడివితో శ్రీకాంత్ రూపొందించిన ఈ డాక్యుమెంటరీ చూసి మన రాష్ట్రంలో ఇన్ని అద్భుతాలు ఉన్నాయా అని అందరూ ఆశ్చర్యపోతారు” అని తెలిపారు.

పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ డాక్యుమెంటరీ, ఏపీలోని అద్భుతమైన ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రూపొందుతోంది.

# ఆంధ్రా కింగ్ నువ్వే అనగానే టెన్షన్ పడ్డాను: ఉపేంద్ర



రామ్ పోతినేని కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం %-%ఆంధ్రా కింగ్ తాలూకా%-%. ఈనెల 28న విడుదలైన ఈ చిత్రం విమర్శకుల నుండి సానుకూల సమీక్షలను అందుకుంది. మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శాండల్‌వుడ్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఈరోజు హైదరాబాద్‌లో నిర్మాతలు విజయోత్సవ సభను నిర్వహించారు.సక్సెస్ మీట్ లో ఉపేంద్ర మాట్లాడుతూ.. తనపై తెలుగు ప్రజల అపారమైన ప్రేమాభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపేంద్ర మాట్లాడుతూ -%--%ఈ ఆఫర్ రాగానే థ్రిల్లయ్యాను. ఎందుకంటే ఇది బలమైన భావోద్వేగాలతో నిండి ఉంది. నాకు ఉన్న ఏకైక ఆందోళన టైటిల్ గురించి. నేను ఆంధ్రా కింగ్ అని మేకర్స్ అన్నారు. దానికి టెన్షన్ పడ్డాను. నేను %-%ఆంధ్రా కింగ్%-% ఎలా కాగలను? కానీ నేను వచ్చినప్పుడల్లా ఇక్కడి ప్రజలు నన్ను ముక్తకంఠంతో స్వాగతించారు, అందుకే నేను కింగ్‌లా ఫీలయ్యాను. తెలుగు ప్రేక్షకులు పెద్ద హృదయం కలిగి ఉన్నారు. గత 25 సంవత్సరాలుగా నాకు ఈ హృదయపూర్వక స్వాగతం లభిస్తున్నందుకు ఆనందంగా ఉన్నాను%--% అన్నారు.ఇలాంటి అవకాశం కల్పించిన మైత్రి మూవీ మేకర్స్ కు నేను నిజంగా కృతజ్ఞుడను అని ఉపేంద్ర అన్నారు. నా సహ నటులు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు. నా అభిమానులు సాగర్, మహాలక్ష్మి (రామ్-భాగ్యశ్రీ) లకు ఆయన బ్లెస్సింగ్స్ అందించారు. ప్రస్తుతం రామ్ , భాగ్యశ్రీ అమెరికాలో ఈ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు.. కానీ నేను ఇక్కడే ఉన్నాను అని కూడా తెలిపారు. నిజానికి నేను స్టార్ ని కదా నన్ను యుఎస్ కి పంపాలి అంటూ సరదాగా జోక్ చేసారు ఉప్పీ.



# అనుకోకుండా వచ్చిన ఆఫర్..

## నా జీవితాన్నే మార్చేసింది: కృతి శెట్టి

‘ఉప్పెన’ చిత్రంతో తొలి సినిమాకే ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన నటి కృతి శెట్టి, తాను సినీ రంగంలోకి అనుకోకుండా ఎలా అడుగుపెట్టిందీ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఒకప్పుడు వరుస ఆఫర్లతో దూసుకెళ్లిన ఆమె, ప్రస్తుతం ఫ్లాపులతో సతమతమవుతూ తమిళ చిత్రాలపై దృష్టి సారించారు.తన కెరీర్ ఆరంభం గురించి కృతి మాట్లాడుతూ... “నేనొక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకి వెళ్లాను. ఆడిషన్ తర్వాత నన్ను తీసుకెళ్లడానికి నాన్న రావాల్సి ఉండగా, ఆయనకు కాస్త ఆలస్యమైంది. ఆ ఖాళీ సమయంలో పక్కనే ఉన్న మరో స్టూడియోలోకి వెళ్లాను. అక్కడ ఒక సినిమా ఆడిషన్స్ జరుగుతున్నాయి. నన్ను చూసిన యూనిట్ సభ్యులు సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. ఏం చెప్పాలో తెలియక మా అమ్మ నంబర్ ఇచ్చి వచ్చేశాను. వాళ్లు అమ్మకు ఫోన్ చేసి ఆడిషన్‌కు పిలిచారు. అలా అనుకోకుండా నాకు ‘ఉప్పెన’ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. అంతా ఓ కలలా జరిగిపోయింది” అని వివరించారు.‘ఉప్పెన’ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత కృతి శెట్టికి అవకాశాలు వెల్లువెత్తాయి. నానితో ‘శ్యామ్ సింగ రాయ్’, నాగచైతన్యతో ‘బంగార్రాజు’ చిత్రాలు పర్వాలేదనిపించినా, ఆ తర్వాత వచ్చిన ‘ది వారియర్’, ‘మాచర్ల నియోజకవర్గం’, ‘కస్టడీ’, ‘మనమే’ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. దీంతో ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం కొంత గ్యాప్ తీసుకున్న కృతి, కోలీవుడ్‌లో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ‘వా వాతియార్’, ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ అనే చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలపై తమిళ పరిశ్రమలో మంచి అంచనాలున్నాయి. ఈ చిత్రాలతోనైనా కృతి శెట్టి తిరిగి విజయాల బాట పడుతుందేమోనని ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వివరణ ఇచ్చినా కాజోల్ ను వదలని నెటిజన్లు...




బాలీవుడ్ నటి కాజోల్ వివాదంలో చిక్కుకున్నారు. ఓ టాక్ షోలో ఆమె పెళ్లి బంధంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలని, అవసరమైతే రెన్యూవల్ చేసుకునే ఆప్షన్ కూడా ఉంటే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

వివరాల్లోకి వెళ్తే, ఓ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ కోసం కాజోల్, ట్వింకిల్ ఖన్నా కలిసి ఓ చర్చా కార్యక్రమానికి హోస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రసారమైన ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాజోల్.. “నచ్చని వారితో బలవంతంగా జీవించడం ఎందుకు? పెళ్లికి కూడా గడువు తేదీ ఉండాలి కదా” అని వ్యాఖ్యానించారు. దీనికి ట్వింకిల్ మద్దతు పలకగా, విక్కీ, కృతి మాత్రం ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు.ఈ వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్ కావడంతో నెటిజన్లు కాజోల్, ట్వింకిల్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వివాహ బంధం విలువను తగ్గించేలా మాట్లాడటం సరికాదని, బాధ్యతగల స్థానంలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజంపై చెడు ప్రభావం చూపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.విమర్శలు పెరగడంతో కాజోల్, ట్వింకిల్ స్పందించారు. షోలో సరదాగా జరిగిన సంభాషణను సీరియస్‌గా తీసుకోవద్దని కాజోల్ కోరారు. ఇది కేవలం హాస్యం కోసమేనని, మొదటి ఎపిసోడ్ నుంచే డిస్క్లైమర్ ఇస్తున్నామని ట్వింకిల్ వివరణ ఇచ్చారు. అయితే, వారి వివరణను కూడా నెటిజన్లు అంగీకరించడం లేదు. ముందు మాట్లాడి, తర్వాత సరదా అనడం సరికాదని, పబ్లిక్ ప్లాట్‌ఫార్మ్‌లపై మాట్లాడేటప్పుడు బాధ్యతగా ఉండాలని హితవు పలుకుతున్నారు.

# నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అల్లు అర్జున్ కూతురు అర్హ

## యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారాలపట్టి అల్లు అర్హ చిన్న వయసులోనే అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా అసాధారణ ప్రతిభ కనబరిచి నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే, అల్లు అర్హ 30 చెస్ పజిల్స్‌ను పరిష్కరించడంలో ఏకంగా 50 మంది విద్యార్థులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చింది. ఇంత చిన్న వయసులో ఆమె ప్రదర్శించిన ఈ నైపుణ్యానికి గుర్తింపుగా ఈ రికార్డు దక్కింది. అల్లు అర్జున్ తరచూ పంచుకునే క్యూట్ వీడియోలతో అర్హ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితురాలైంది.గతంలో ‘శాకుంతలం’ సినిమాలో బాలనటిగా అరంగేట్రం చేసి తన నటనతో, స్పష్టమైన తెలుగు ఉచ్చారణతో ప్రేక్షకులను, విమర్శకులను ఆకట్టుకుంది. ఇప్పుడు చదువుతో పాటు చదరంగంలోనూ అద్భుత ప్రతిభ కనబరుస్తుండటంతో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తండ్రికి తగ్గ కూతురని, అల్లు అర్జున్ స్ఫూర్తిని అర్హ కొనసాగిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.




# కార్తి అన్నగారు వస్తారు

## టీజర్.. ఎనర్జీ అదిరింది..!

కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా వస్తున్న కొత్త సినిమా టీజర్ రిలీజైంది. ఈ సినిమాకు తమిళ్ లో వా వాతియార్ అనే టైటిల్ పెట్టగా తెలుగులో అన్నగారు వస్తారు అనే పేరుని ఫిక్స్ చేశారు. నలన్ కుమారస్వామి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ వా వాతియార్ అదే అన్నగారు వస్తారు సినిమాను స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కే.యి జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. అన్నగారు వస్తారు సినిమాలో కార్తి సరసన కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా టీజర్ ని ఒక సాంగ్ బిట్ రూపంలో రిలీజ్ చేశారు.సినిమాలో పోలీస్ గా నటిస్తున్న కార్తీ అలా కార్ దిగి రాగానే అతనికి వెల్కం చెబుతున్న సందర్భంలో వెనుక మ్యూజిక్.. కార్తి గ్రేస్ ఫుల్ స్టెప్స్ అబ్బా ఫ్యాన్స్ కి అయితే సూపర్ అనిపించేస్తుంది. ఇక మ్యూజిక్ వస్తూనే కార్తి డ్యాన్స్ చేస్తూనే మధ్య మధ్యలో సినిమా కాన్సెప్ట్ కి సంబంధించిన కొన్ని కట్ షాట్స్ వేశారు. ఫైనల్ గా మణిసార్ అనుకుంటూ కార్తి వెళ్తాడు. సో మరో క్రేజీ పోలీస్ స్టోరీతో కార్తి అన్నగారు వస్తారు సినిమాతో వస్తున్నారు.ఈ సినిమాలో కార్తి ఎనర్జిటిక్ గా కనిపించేలా ఉన్నారు. అఫ్కోర్స్ అన్ని సినిమాలకు ఆయన ఎనర్జీ అదిరిపోతుంది. కానీ పోలీస్ గెటప్ లో కార్తి హెయిర్ కట్, ఆయన స్టైల్ అంతా కొత్తగా ఉంది. అదే ఎనర్జీగా మారి స్క్రీన్ మీద అందంగా కనిపిస్తుంది. ఇక జస్ట్ టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో శాంపిల్ చూపించారు మేకర్స్. తప్పకుండా అన్నగారు వస్తారు కార్తి ఫ్యాన్స్ కి ఒక మంచి మాస్ ఫీస్ట్ అందించేలా ఉందనిపిస్తుంది.

# అఖండ-2 టీజర్ కు అదిరిపోయే రెస్పాన్స్



నటసింహం నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న భారీ చిత్రం ‘అఖండ 2’ నుంచి పవర్ఫుల్ టీజర్ విడుదలైంది. ‘అఖండ 2 మ్యాసివ్ తాండవం’ పేరుతో విడుదలైన ఈ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి, ముఖ్యంగా అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సోషల్ మీడియాలో ఈ టీజర్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది.

“చెడు ఎక్కడ జరిగినా దేవుడు ఏదో ఒక రూపంలో ప్రత్యక్షమవుతాడు.. బీ బ్రేవ్” అంటూ బాలకృష్ణ తనదైన శైలిలో చెప్పిన డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. టీజర్‌లోని యాక్షన్ సన్నివేశాలు, విజువల్స్, నేపథ్య సంగీతం సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. గతంలో సంచలన విజయం సాధించిన ‘అఖండ’ చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కుతోంది.

హైదరాబాద్‌లో చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. తాజా టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపు అయ్యాయి